తెలుగు దినపత్రిక
# సిరి
People's Voice వార్త పత్రిక
RNI TG TEL/ 26/A0381
19-07-2026
ఆదివారం హైదరాబాద్
సంపుటి: (volume): 1
సంచిక: (ISSUE): 161
PUBLISHED FROM HYDERABAD పేజీలు-8 వెల:రూ.4 /–

తెలుగు దినపత్రిక
సిరి
People's Voice
RNI:TGTEL/26/A0381
siridailynews@gmail.com
/siridailynews
@siridailynews
విలేకరులు కావలెను
ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న సిరి దినపత్రిక లో తెలంగాణలోని అన్ని జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్ తో పాటు, అన్ని జిల్లాలోని నియోజకవర్గ కేంద్రాలకు మరియు మండలాలకు విలేకరులు కావలెను.
99897 78881, 7702344303, 9440451575



# స్కీం కొత్తదే.. కానీ డేటా పాతది..!

- నూతన ఆరోగ్య పథకంలో 2014 నాటి సమాచారం..
- వెబ్‌సైట్ ఓపెన్ చేయగానే ఉద్యోగులు షాక్..
- సాంకేతికంగా నిలిచిపోయిన కార్డుల జారీ
- కార్డులపై ఆధారపడిన వారి జాబితా తప్పుగా రావడంతో ఉన్నతాధికారులకు ఉద్యోగ సంఘాల ఫిర్యాదు
- కొత్త డేటా అప్‌డేట్ చేసే వరకు ఆన్‌లైన్ సేవలు తాత్కాలికంగా బంద్

**తెలంగాణ బ్యూరో, సిరి న్యూస్:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల కోసం ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నూతన ఆరోగ్య పథకం ప్రారంభంలోనే సాంకేతిక ఇబ్బందుల్లో పడింది. గత రెండు నెలలుగా ఉద్యోగుల జీతాల నుండి ఈ హెల్త్ ట్రస్ట్ కొరకు నిధులను కట్ చేస్తున్నప్పటికీ, తమ ఆరోగ్యానికి సరైన భద్రత కల్పించడంలో ఆలస్యం జరుగుతోందని ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే శుక్రవారం సచివాలయంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహలు కలిసి ఈ సరికొత్త నగదు రహిత ఆరోగ్య పథకాన్ని ఘనంగా ప్రారంభించారు. అయితే అధికారుల నిర్లక్ష్యమో లేక ప్రభుత్వ పర్యవేక్షణా లోపమో తెలియదు కానీ.. పథకం ప్రారంభించిన కొద్దిసేపటికే అంతర్జాల పోర్టల్‌లో దాదాపు 12 ఏళ్ల క్రితం నాటి పాత డేటా రావడం అందరినీ తీవ్ర ఆశ్చర్యానికి గురిచేసింది.

మిగతా 2వ పేజీలో..

# కాంగ్రెస్‌కు ఇక డెత్ డిక్లరేషనే

- సరూర్ నగర్ యువ సంగ్రామ సదస్సులో కేటీఆర్ గర్జన

- యువతకు రాహుల్ వెన్నుపోటు
- నోటిఫికేషన్లు లేవు.. అన్నీ లూటిఫికేషన్లే
- రాష్ట్రంలో "స్కాం" క్యాలెండర్ నడుస్తోంది
- రేవంత్ జాబులు కాదు రాహుల్ జేబులు నింపుతున్నడు
- నిరుద్యోగులకు అన్నగా తోడుంటా
- ఇప్పటిదాకా ఒక లెక్క.. ఇకపై ఇంకో లెక్క

**హైదరాబాద్, జూలై 18, సిరి న్యూస్:**
యువతను యూత్ డిక్లరేషన్ పేరుతో దారుణంగా మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి ఇక డెత్ డిక్లరేషనే మిగిలిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. యూత్ డిక్లరేషన్ ఇచ్చిన వేదికపైనే.. తెలంగాణ యువత కాంగ్రెస్‌కు 'డెత్ డిక్లరేషన్ రాస్తుందన్నారు. మూడేళ్ల క్రితం ఏ సరూర్ నగర్ స్టేడియం వేదికగా కాంగ్రెస్ పార్టీ యూత్ డిక్లరేషన్ బురిడీ పత్రాన్ని ఆవిష్కరించిందో అదే వేదికపై ఇవాళ తెలంగాణ నిరుద్యోగ యువత కాంగ్రెస్ మోసాలను గ్రహించిందని కేటీఆర్ స్పష్టం చేశారు. మాట తప్పి, నట్టేట ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వానికి అదే గడ్డపై నుంచి యువత 'డెత్ డిక్లరేషన్'

మిగతా 3వ పేజీలో..



## సూపర్ ఎల్ నినోను ఎదుర్కొనేందుకు సన్నద్ధం

- ముందస్తు కార్యాచరణ ప్రణాళికలతో రంగం సిద్ధం
- మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి




3



## విక్రమ్1 విజయం శాస్త్రవేత్తల ప్రతిభకు నిదర్శనం

- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు హర్షం

**హైదరాబాద్, జూలై 18 :**
శ్రీహరికోట వేదికగా విక్రమ్1 రాకెట్ ప్రయోగంలో చరిత్రాత్మక విజయాన్ని సాధించడం పట్ల బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు

మిగతా 3వ పేజీలో..

## 21న బల్కంపేట ఎల్లమ్మ కల్యాణోత్సవం

- ఏర్పాట్లపై అధికారులతో తలసాని సమీక్ష

**హైదరాబాద్, జూలై18, సిరి న్యూస్:**
ఈ నెల 21న నిర్వహించనున్న బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి కల్యాణం, 22న జరగనున్న రథోత్సవం సందర్భంగా అన్ని శాఖలు సమన్వయంతో పని చేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అధికారులను ఆదేశించారు. శనివారం బల్కంపేట

మిగతా 3వ పేజీలో..



# ఎల్‌నినో సవాళ్లకు సర్కారు సిద్ధం

- నిరంతరాయ విద్యుత్ సరఫరా కోసం అత్యాధునిక సాంకేతికత
- రాష్ట్రవ్యాప్తంగా విస్తరించనున్న పవర్ అంబులెన్స్ సేవలు
- ఏఐ ద్వారా విద్యుత్ పంపిణీ వ్యవస్థ పటిష్టం
- అంగన్‌వాడీలకు సోలార్ వెలుగులు
- విద్యుత్ శాఖపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమీక్ష

**హైదరాబాద్, జూలై 18 (సిరి న్యూస్):**
రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావంతో రాబోయే రోజుల్లో విద్యుత్ డిమాండ్ భారీగా పెరిగే అవకాశం ఉందని, ఈ సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు విద్యుత్ యంత్రాంగం సంసిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశించారు. శనివారం హైదరాబాద్‌లోని ఎస్పీడీసీఎల్ కార్యాలయంలో ఇంధన శాఖపై నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఏ ఒక్కరికీ విద్యుత్ కష్టాలు కలగకుండా, నాణ్యమైన

మిగతా 3వ పేజీలో..



## వాంగ్‌చుక్ దీక్ష భగ్నం

- సోనమ్ ను ఆసుపత్రికి తరలించిన పోలీసులు
- ఆరోగ్యం క్షీణించడంతో హైకోర్టు ఆదేశాలు
- సఫ్దర్‌జంగ్ హాస్పిటల్‌కు తరలింపు
- ఎమర్జెన్సీ వార్డులో చికిత్స.. స్పృహలోనే ఉన్నారన్న అధికారులు

2





2

## సీఎంతో 'నీట్' ర్యాంకర్లు, అథ్లెట్ ప్రవల్లిక



## బహదూర్‌గూడ వద్ద తీవ్ర ఉద్రిక్తత



- బుల్లెట్ ట్రైన్ కోసం భూ సేకరణ.. అధికారులపై రైతుల మండిపాటు
- భూముల జోలికి వస్తే ఊరుకోబోమని హెచ్చరిక
- ఐదు రోజులుగా కొనసాగుతున్న ఆందోళన

3



## పీవీ సింధు జోరు!

- జపాన్ ఓపెన్ ఫైనల్లోకి భారత స్టార్
- రెండేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత మేజర్ టోర్నీ ఫైనల్‌లోకి..
- చైనా స్టార్ చెన్ యుఫీపై అద్భుత విజయం
- హ్యామ్‌స్ట్రింగ్ గాయంతో మ్యాచ్ మధ్యలోనే నిష్క్రమించిన చెన్ యుఫీ

2



## వర్షాభావ పరిస్థితులపై 20న జిల్లాస్థాయి సమావేశాలు

2

# వర్షా భావ పరిస్థితులపై 20న జిల్లాస్థాయి సమావేశాలు

- ఏర్పాట్లు చేయాలని అధికారులకు సీఎస్ ఆదేశాలు

**హైదరాబాద్, జూలై 18, సిరి న్యూస్:**

రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావం, తీసుకోవాల్సిన కార్యాచరణపై జిల్లా కలెక్టర్లు, ప్రత్యేక అధికారులతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శనివారం సమీక్షించారు. రాష్ట్రంలోని పది ఉమ్మడి జిల్లాల్లో ప్రస్తుత పరిస్థితులపై ఆయా జిల్లాల ఇన్‌చార్జ్ మంత్రులు జిల్లాల్లో పర్యటించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమీక్షిస్తారన్నారు. ఈ నెల 20న నిర్వహించనున్న ఆ జిల్లా స్థాయి సమావేశాలకు నియమితులైన ప్రత్యేక అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని సీఎస్ ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులు వ్యవసాయంపై చూపే ప్రభావం గురించి రైతులు, ప్రజాప్రతినిధులు, వారికి విస్తృత అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమన్నారు. అధిక శాతం జిల్లాల్లో ఇప్పటికే తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయంటూ రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగు, పరిస్థితులకు అనుగుణమైన వ్యవసాయ విధానాలు, అత్యవసర ప్రత్యామ్నాయ ప్రణాళికలపై అవగాహన కల్పించాలని కలెక్టర్లను ఆదేశించారు. పంటల వైవిధ్యీకరణ ద్వారా రైతులు నష్టాలను తగ్గించుకుని జీవనోపాధిని కాపాడుకోవచ్చని సూచించారు. రైతులకు శాస్త్రీయ, సాంకేతిక సమాచారాన్ని సమర్థవంతంగా చేరవేసే విధంగా ఈ కార్యక్రమాన్ని రోజంతా నిర్వహించేలా రూపొందించినట్లు సీఎస్ తెలిపారు. ఈ సమావేశాల్లో రైతులు వ్యవసాయ శాస్త్రవేత్తలు, నిపుణులు, ప్రభుత్వ అధికారులతో నేరుగా చర్చించి తమ సందేహాలను నివృత్తి చేసుకోవడంతో పాటు ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ప్రణాళిక, వ్యవసాయ నిర్వహణపై సరైన నిర్ణయాలు తీసుకునే అవకాశం కల్పించనున్నట్లు చెప్పారు.ఈ కాన్ఫరెన్స్‌లో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు వికాస్ రాజ్, దానకిశోర్, నవీన్ మిట్టల్, బెన్‌హర్ ఎక్కా, వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సీఎంతో 'నీట్' ర్యాంకర్లు, అథ్లెట్ ప్రవల్లిక

**హైదరాబాద్, జూలై 18, సిరి న్యూస్ :**

సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలల (టీజీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్)లో చదివి 'నీట్'లో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులు, చైనాలో జరిగిన తొలి ఆసియా అండర్23 అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్2026లో మహిళల 4×400 మీటర్ల రిలే పోటీలో స్వర్ణ పతకాన్ని సాధించిన సాయిప్రవల్లిక ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని శనివారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. వీరందరినీ ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎస్‌సీడీడీ ముఖ్య కార్యదర్శి విజయేంద్ర బోయి, టీజీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్ కార్యదర్శి (ఎఫ్ఏసీ) కంభంపాటి శారద, జాయింట్ సెక్రటరీ(అకాడమిక్) సక్రు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

**పేదరికం ప్రతిభకు అడ్డంకి కాదు :**

**మంత్రి అడ్లూరి**

ఎంసీహెచ‌ఆర్డీలో జరిగిన కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థలలో చదివి నీట్‌లో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులతో పాటు,చైనాలోని ఓర్డోస్‌లో నిర్వహించిన తొలి ఆసియా అండర్ 23 అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్2026లో మహిళల 400 మీటర్ల రిలే పోటీలో భారత జట్టు స్వర్ణ పతకాన్ని కైవసంసాధించిన సాయి ప్రవల్లికతో కలిసి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డిని కలిసిన సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ గురుకులాల్లో చదువుతున్న ప్రతి విద్యార్థి విజయం వెనుక ప్రభుత్వం తీసుకున్న సంస్కరణలు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దూరదృష్టి, ఉపాధ్యాయుల అంకితభావం, తల్లిదండ్రుల విశ్వాసం ఉన్నాయన్నారు. ఈ విజయాలు ఒక్క విద్యార్థుల కుటుంబాలకు మాత్రమే కాదు తెలంగాణ సమాజానికే గర్వకారణం అన్నారు.గురుకుల విద్యాసంస్థల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం, అత్యాధునిక వసతి, డిజిటల్ విద్య, ఉచిత నీట్, జేఈఈ, సివిల్స్ వంటి పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ, అనుభవజ్ఞులైన అధ్యాపకులు, సబ్జెక్టు నిపుణుల పర్యవేక్షణను ప్రభుత్వం అందిస్తోందని మంత్రి వివరించారు. విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ పిల్లలకు కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా నాణ్యమైన విద్య, పౌష్టికాహారం, ఉచిత ప్రత్యేక కోచింగ్, అన్ని సౌకర్యాలు కల్పించి వారి కలలను సాకారం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# హైడ్రా మెగా ఆపరేషన్..

- ఒకే రోజు 840 ఎకరాల స్వాధీనం

**హైదరాబాద్, జూలై 18, సిరి న్యూస్:**

హైదరాబాద్ మహానగర పరిధిలో ప్రభుత్వ భూముల ఆక్రమణలపై హైడ్రా శనివారం చేపట్టిన మెగా ఆపరేషన్‌లో ఒకే రోజులో 840 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమణల నుంచి స్వాధీనం చేసుకుంది. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లాల్లో నిర్వహించిన ఈ ప్రత్యేక చర్యల్లో బహిరంగ మార్కెట్ విలువ ప్రకారం సుమారు రూ.30 వేల కోట్లకు పైగా విలువైన భూములను రక్షించినట్లు అధికారులు తెలిపారు.

ఈ ఆపరేషన్‌లో ప్రధానంగా శంషాబాద్ మండలం బహదూర్‌గూడలో ప్రతిపాదిత బుల్లెట్ ట్రైన్ హబ్‌కు కేటాయించిన సర్వే నంబర్లు 28, 62 పరిధిలోని సుమారు 650 ఎకరాల ప్రభుత్వ భూమిని హైడ్రా ఆధీనంలోకి తీసుకుని ఫెన్సింగ్ ఏర్పాటు చేసింది. 1954 ఖస్రా పహాణీ రికార్డుల ప్రకారం ఈ భూమి ప్రభుత్వానిదేనని, కొందరు అక్రమంగా ఫామ్‌హౌస్‌లు నిర్మించి వ్యవసాయం చేస్తున్నట్లు రెవెన్యూ విచారణలో తేలిందని అధికారులు వెల్లడించారు.

ఫెన్సింగ్ పనులను అడ్డుకునేందుకు కొందరు నిరసనకు దిగినా, సైబరాబాద్ పోలీసులు పరిస్థితిని అదుపులోకి తెచ్చి హైడ్రా చర్యలకు భద్రత కల్పించారు. దీంతో అధికారులు భూసంరక్షణ పనులను పూర్తి చేశారు.

రాయదుర్గం ప్రాంతంలో మరో 84 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమణల నుంచి రక్షించిన హైడ్రా, కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని జనరల్ ల్యాండ్ రిజిస్టర్ సర్వే నంబర్లు 243, 255లోని 106 ఎకరాల రక్షణ శాఖ భూమిని కూడా స్వాధీనం చేసుకుంది. ఈ చర్యలు రియల్ ఎస్టేట్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. రెవెన్యూ, మున్సిపల్, పోలీసు శాఖల సమన్వయంతో ఈ మెగా ఆపరేషన్ నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. చెరువులు, అటవీ ప్రాంతాలు, సహజ రాతి నిర్మాణాలు, వన్యప్రాణుల ఆవాసాలకు ఎలాంటి నష్టం కలగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకున్నామని పేర్కొన్నారు. అక్రమ లేఅవుట్లు, అనుమతులు లేని ఫామ్‌హౌస్‌లపై చర్యలు చేపట్టడంతో పాటు భవిష్యత్తులో మళ్లీ ఆక్రమణలు జరగకుండా ప్రతి స్థలంలో ప్రభుత్వ హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు.ప్రభుత్వ భూముల పరిరక్షణలో ఎలాంటి రాజీ ఉండదని, ఆక్రమణదారులపై కఠిన చర్యలు కొనసాగుతాయని ఉన్నతాధికారులు స్పష్టం చేశారు.



# స్కీం కొత్తదే.. కానీ డేటా పాతది..!

**మొదటిపేజీ తరువాయి**

**ఎనిమిది లక్షల కుటుంబాల ఆశలు.. తీరా చూస్తే పాత డేటా**

తెలంగాణవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగులకు, రిటైర్డ్ పెన్షనర్లకు ఎలాంటి ముందస్తు నగదు చెల్లింపులు లేకుండా కార్పొరేట్ వైద్యం అందించాలనే ఉద్దేశంతో ఈ సరికొత్త విధానాన్ని తీసుకొచ్చారు. ఇందులో భాగంగా 8 లక్షల మంది ఉద్యోగులకు, పెన్షనర్లు తమ భాగస్వామ్యంతో నిధిని ఏర్పాటు చేసుకోగా, దానికి సమానంగా ప్రభుత్వం కూడా తన వాటాను జమ చేస్తుంది. ఈ పథకం ద్వారా వారి కుటుంబ సభ్యులతో కలుపుకుని 29.80 లక్షల మందికి లబ్ధి పొందాల్సి ఉంది. అయితే, కొత్త వెబ్‌సైట్ నుండి డిజిటల్ హెల్త్ కార్డులను డౌన్‌లోడ్ చేసుకునేందుకు ఉద్యోగులు ప్రయత్నించగా, అందులో వారి కుటుంబ సభ్యుల వివరాలన్నీ పాతవి నమోదు కావడంతో ఉద్యోగులు లబోదిబోమంటున్నారు. ఇటీవల కొత్త పథకం కొరకు ప్రస్తుత ఉద్యోగుల తాజా సమాచారం మరియు ఆధారపడిన వారి నూతన జాబితాను సేకరించినప్పటికీ, అధికారులు ఆ వివరాలను వెబ్‌సైట్‌లో అప్‌డేట్ చేయకపోవడమే ఈ కొత్త సమస్యకు దారితీసింది.

**తాత్కాలికంగా నిలిచిన వెబ్‌సైట్**

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ హెల్త్ కార్డుల ప్రక్రియ ప్రారంభోత్సవం రోజే ఇలాంటి తీవ్రమైన లోపాలతో దర్శనమివ్వడంతో ఉద్యోగ సంఘాలు రంగంలోకి దిగాయి. వెబ్‌సైట్‌లో తప్పుడు వివరాలతో వస్తున్న కార్డుల సమస్యపై ఉన్నతాధికారులకు తక్షణమే లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశాయి. దీంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, వెబ్‌సైట్ నుండి పాత డేటాను పూర్తిగా తొలగించి, ఉద్యోగులు ఇటీవల సమర్పించిన నూతన సమాచారాన్ని పూర్తిగా అప్‌లోడ్ చేసే వరకు ఈ కొత్త డిజిటల్ కార్డుల జారీ ప్రక్రియను తాత్కాలికంగా నిలిపివేసినట్లు తెలిసింది. ఏది ఏమైనప్పటికీ, ఎన్నో ఆశలతో ఎదురుచూసిన నగదు రహిత ఆరోగ్య భద్రతా విధానం ప్రారంభంలోనే సాంకేతిక లోపాల వల్ల బ్రేకులు పడటంపై రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగ శ్రేణులలో తీవ్ర అసంతృప్తి, నిరసన వ్యక్తమవుతోంది.



# వాంగ్‌చుక్ దీక్ష భగ్నం

**తెలంగాణ బ్యూరో, సిరి న్యూస్:**

ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద గత 20 రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్న ప్రముఖ పర్యావరణవేత్త సోనమ్ వాంగ్‌చుక్‌ను పోలీసులు బలవంతంగా ఆసుపత్రికి తరలించడం జాతీయ స్థాయిలో కలకలం రేపింది. దీక్షా వేదిక వద్ద ఉన్న వాంగ్‌చుక్‌ను పోలీసులు సఫ్దర్‌జంగ్ ప్రభుత్వ ఆసుపత్రిలోని ఎమర్జెన్సీ వార్డుకు తరలించారు. ప్రస్తుతం ఆయన స్పృహలోనే ఉన్నారని, ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు పేర్కొన్నారు. నిరసనకారులు అడ్డగించే ప్రయత్నం చేసినప్పటికీ, పోలీసులు సంయమనంతో వ్యవహరించి ప్రక్రియను పూర్తి చేశామని ఢిల్లీ డీసీపీ తెలిపారు. లాఠీఛార్జ్ జరగలేదని స్పష్టం చేస్తూనే, జంతర్‌మంతర్ ప్రాంతాన్ని శాంతియుతంగా ఖాళీ చేయాలని ఆయన అభ్యర్థించారు. మరోవైపు, పోలీసులు వ్యవహరించిన తీరుపై నిరసనకారులు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 60 ఏళ్ల వయసులో 20 రోజులుగా ఆహారం తీసుకోకుండా దీక్ష చేస్తున్న వాంగ్‌చుక్‌ను, ఆయన ఇష్టం లేకుండానే పోలీసులు ఈడ్చుకెళ్లారని ఆరోపించారు. కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజిత్ దిప్కే మాట్లాడుతూ, పోలీసులది అప్రజాస్వామిక ధోరణి అని విమర్శించారు. పోలీసులు కాదు, గుండాల్లా ప్రవర్తించారు అని ఆయన తీవ్ర పదజాలంతో ఆరోపించారు. నిరసనకారులపై దాడి జరిగిందని, వాంగ్‌చుక్‌ను ఎక్కడికి తీసుకెళ్లారో కూడా చెప్పకుండా గోప్యత పాటించారని వారు పేర్కొంటున్నారు. అయితే, హైకోర్టు ఉత్తర్వుల మేరకే ఈ చర్య తీసుకున్నామని పోలీసులు వాదిస్తుండటంతో, ఈ ఘటన ఇప్పుడు రాజకీయంగా మరియు సామాజికంగా పెద్ద చర్చకు దారితీసింది.

# పీవీ సింధు జోరు!

**తెలంగాణ బ్యూరో, సిరి న్యూస్:**



భారత బ్యాడ్మింటన్ దిగ్గజం, రెండుసార్లు ఒలింపిక్ పతక విజేత పీవీ సింధు అద్భుత ఫామ్‌ను ప్రదర్శిస్తూ జపాన్ ఓపెన్ సూపర్ సిరీస్‌లో ఫైనల్లోకి దూసుకెళ్లింది. శనివారం జరిగిన మహిళల సింగిల్స్ సెమీఫైనల్లో ప్రపంచ నంబర్ 4, టోక్యో ఒలింపిక్స్ ఛాంపియన్ చెన్ యుఫీపై విజయం సాధించి సింధు ఈ ఘనతను సొంతం చేసుకుంది. ఒక మేజర్ టోర్నీలో సింధు ఫైనల్‌కు చేరుకోవడం గత రెండేళ్లలో ఇదే తొలిసారి కావడం గమనార్హం. ప్రపంచ 12వ ర్యాంకర్ సింధు, చెన్ యుఫీ మధ్య జరిగిన ఈ పోరు ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగింది. తొలి గేమ్‌ను సింధు 2119తో కైవసం చేసుకోగా, రెండో గేమ్‌లో 1510తో ఆధిక్యంలో ఉన్న సమయంలో చెన్ యుఫీ తీవ్రమైన హ్యామ్‌స్ట్రింగ్ గాయానికి గురైంది. గాయం తీవ్రత వల్ల ఆమె మ్యాచ్ మధ్యలోనే రిటైర్డ్ హర్ట్‌గా తప్పుకోవడంతో సింధు విజేతగా నిలిచింది. ఈ మ్యాచ్‌లో భాగంగా జరిగిన 51 షాట్ల సుదీర్ఘ ర్యాలీ మ్యాచ్‌కే హైలైట్‌గా నిలిచింది. "స్కోరు బోర్డు గురించి ఆలోచించకుండా కేవలం తర్వాతి పాయింట్ మీదే ఫోకస్ పెట్టమని కోచ్ ఇచ్చిన సలహా నా మైండ్‌సెట్‌ను మార్చింది" అని సింధు మ్యాచ్ అనంతరం పేర్కొన్నారు. గత నాలుగు మ్యాచుల్లో చెన్ యుఫీ చేతిలో ఓడిపోయిన సింధు, ఈ విజయంతో ఆ పరాజయాల పరంపరకు అడ్డుకట్ట వేసింది.

# మహిళా శక్తి దీవెనలే మా ప్రభుత్వ బలం

- మహిళా సాధికారత కోసం ఎఫ్ఎల్‌వోకు మరో ఇండస్ట్రియల్ పార్క్
- ఫ్యూచర్ సిటీలో ఫిక్కీకి ఎకరం స్థలాన్ని కేటాయిస్తాం
- 'ఫిక్కీ' మహిళా పారిశ్రామికవే□త్తల సమావేశంలో సీఎం రేవంత్

**హైదరాబాద్, జూలై 18 , సిరి న్యూస్:**



మహిళా శక్తి దీవెనలే తమ ప్రభుత్వ బలం అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. మహిళా స్వయం సహాయక బృందాలను బలోపేతం చేసేందుకు 22 జిల్లా కేంద్రాల్లో ఇందిరా మహిళా శక్తి భవనాలను నిర్మిస్తున్నామని, త్వరలోనే ప్రారంభించబోతున్నామని, ఈ భవనాలను శిక్షణ, మార్కెటింగ్, వ్యాపారానికి కేంద్రంగా పనిచేసేలా కార్పొరేట్ హంగులతో నిర్మిస్తున్నామని తెలిపారు. ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్(ఎఫ్ఎల్‌వో) హైదరాబాద్ విభాగం 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎంసీహెచఆర్‌డీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మహిళా పారిశ్రామికవేత్తలు శనివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ హైటెక్ సిటీ ప్రాంతంలో శిల్పారామంకు అనుకుని రూ.వెయ్యి కోట్ల విలువైన స్థలాన్ని ఇందిరా మహిళా శక్తి బజార్ నిర్వహణకు కేటాయించామన్నారు. గ్రామీణ హస్తకళలు, సంప్రదాయ ఉత్పత్తులను విక్రయించడానికి ఈ బృందాలకు ప్రత్యేకంగా కేటాయించిన 150కిపైగా దుకాణాలు విజయవంతంగా నడుస్తున్నాయన్నారు. అదే స్ఫూర్తితో మహిళా సాధికారత కోసం ఫిక్కీ అభ్యర్థనలను అత్యంత ప్రాముఖ్యతతో నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. ఫిక్కీ ప్రధాన కార్యాలయం నిర్మించుకోవడానికి శిల్పారామం పక్కనే వెయ్యి గజాల స్థలాన్ని కేటాయిస్తామని, హైటెక్ సిటీ, సిఐఐ (కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ) కార్యాలయానికి మధ్యలో ఫిక్కీ కార్యాలయం ప్రత్యేక ఆకర్షణగా నిలువనుందని తెలిపారు. దీంతోపాటు ఫిక్కీని ఈ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భారత్ ఫ్యూచర్ సిటీ అభివృద్ధిలో భాగస్వామిని చేసే ఆలోచనతో భారత్ ఫ్యూచర్ సిటీలో ఫిక్కీకి ఒక ఎకరం స్థలాన్ని కేటాయిస్తామని, మహిళల అభ్యున్నతికి ఏమి చేసినా వ్యక్తిగతంగా తనకు చాలా సంతృప్తినిస్తుందని చెప్పారు. అమెజాన్ లాంటి దిగ్గజ సంస్థ ఫ్యూచర్ సిటీలో రూ.లక్ష కోట్ల పెట్టుబడులు పెట్టనుందని, రానున్న రోజుల్లో ప్రపంచ అగ్రగామి ఫార్చ్యూన్500 కంపెనీలనన్నింటినీ ఫ్యూచర్ సిటీలో నెలకొల్పాలన్నది ప్రభుత్వ లక్ష్యమని, దీంట్లో ఫిక్కీతోపాటు మహిళా పారిశ్రామికవేత్తల పాత్ర కీలకం కానుందని వివరించారు. ఎఫ్ఎల్‌వో ఆధ□ర్యంలోని ఇండస్ట్రియల్ పార్క్ విజయవంతమైన నేపథ్యంలో మరొక ఇండస్ట్రియల్ పార్కును మహిళా సాధికారత కోసం అభివృద్ధి చేసే అంశాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. మహిళలు ఆర్థికంగా ఎదిగిన దేశాల్లో ఆర్థిక వృద్ధి, జీవన ప్రమాణాలు మెరుగ్గా ఉంటాయన్నారు. ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్ 25 ఏళ్ళు పూర్తి చేసుకోవడం, 2027లో వందేళ్ళు పూర్తి చేసుకోవడం సంతోషకరమని, ఈరోజు మహిళా వ్యాపారవేత్తలతో సమావేశం కావడం ఆనందకరమని అన్నారు. మహిళా పారిశ్రామికవేత్తలను శాయశక్తులా ప్రోత్సహించడానికి సిద్ధంగా ఉన్నామని, వారితో ప్రతీ మూడు నెలలకోసారి సమావేశం నిర్వహిస్తామని సీఎం చెప్పారు. రాష్ట్రంలో మహిళా పొదుపు సంఘాలు సరికొత్త విప్లవాన్ని సృష్టిస్తున్నాయంటూ ప్రభుత్వం వాటిని ప్రోత్సహించేందుకు చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా స్వయం సహాయక సంఘాల కోసం ఎనిమిది వేల ఇందిరా స్త్రీ శక్తి భవనాలకు శంకుస్థాపన చేసామని, మహిళా సంఘాల ఉత్పత్తులను అమెజాన్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా విక్రయించే దిశగా పనిచేస్తున్నామని కూడా తెలిపారు. వ్యాపారాల్లో గొప్పగా రాణిస్తున్న మహిళా సంఘాలకు ఫిక్కీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం అవార్డులు ఇచ్చి గౌరవించుకునే ఆనవాయితీ తీసుకురావాలన్నారు. వికసిత్ భారత్ 2047 లక్ష్యమైన 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థలో 2.5% జనాభా ఉన్న తెలంగాణ దేశ జీడీపీలో తన వాటాను 5% నుండి 10%కి పెంచాలని లక్ష్యంగా పెట్టుకుందని పేర్కొన్నారు. ఈ దేశానికి మహిళలను అత్యంత ఉన్నత స్థానాల్లో ప్రోత్సహించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని, ప్రధాన మంత్రి, రాష్ట్రపతి, ముఖ్యమంత్రులు, జడ్జిలు, గవర్నర్లుగా మహిళలను ప్రోత్సహించిందని, సోనియా గాంధీ 2013లోనే మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టినప్పటికీ ఇప్పటివరకు అది అమలు కాలేదని, వచ్చే ఎన్నికల తర్వాత అమలవుతుందని ఆశిస్తున్నానని అన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సీఎం సలహాదారు రామకృష్ణారావు, ఎఫ్ఎల్‌వో జాతీయ అధ్యక్షురాలు పూజా గర్గ్, ఎఫ్ఎల్‌వో హైదరాబాద్ చైర్పర్సన్ సీతారెడ్డి గడ్డం, సహా అనేకమంది మహిళా పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

**కల్తీల నిరోధానికి కఠిన చట్టం- చట్టం తయారీకి శాసనసభలో సమగ్ర చర్చ**

ఆహార, ఔషధాల కల్తీల నిరోధానికి కఠిన చట్టం రూపొందించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. కూరగాయలు, పండ్లు, పాలు అన్ని కల్తీ అవుతండడంతో ప్రతి ఒక్కరూ అనారోగ్యాల బారిన పడుతున్నారని అన్నారు. తెలంగాణ ఆహార కల్తీ, ఔషధ నియంత్రణ చట్టంపై ఎంసీహెచఆర్డీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు. ఆకుకూరలు, కూరగాయలు, పాలు ఎక్కువ రోజులు నిల్వ ఉంచేందుకు, పండ్లు త్వరగా మగ్గేందుకు విచ్చలవిడిగా రసాయనాలు వాడుతుండడంతో ప్రజలు అనాsగ్యానికి గురవుతున్నారని సీఎం తెలిపారు. ఎరువులు, పురుగు మందుల భారీ వాడకంతో పంట ఉత్పత్తుల్లోనూ రసాయన అవశేషాలు బయటపడి దిగుమతి చేసుకోవడానికి విదేశాలు నిరాకరిస్తున్న విషయాన్ని ప్రస్తావించారు. మార్కెట్‌లో సేంద్రియ ఉత్పత్తుల పేరుతో పలు రకాల ఉత్పత్తులు అమ్ముతున్నారని, అధిక ధరలు ప్రజలు వాటిని కొంటున్నా అవి సేంద్రియ ఉత్పత్తులే అని నిర్ధారించేందుకు సరైన వ్యవస్థలు లేవని అన్నారు. ఈ నేపథ్యంలో కల్తీల నిరోధానికి సమగ్ర చట్టాలు ఉన్న దేశాలను సందర్శించి అక్కడి విధానాలను అధ్యయనం చేయాలని సీఎం అధికారులకు సూచించారు. ఆయా అధ్యయనాల ఆధారంగా ఒక సమగ్రమైన నివేదికను తయారు చేయాలన్నారు. దానిపై బిల్లు రూపొందించి శాసనసభలో సమగ్రమైన చర్చ చేపడతామని తెలిపారు. శాసనసభలో చర్చతో పాటు ప్రజల నుంచి అభిప్రాయాలు స్వీకరించాలని సూచించారు. కల్తీలకు సంబంధించి సమగ్ర సమాచార సేకరణకు విజిల్ బ్లోయర్లను నియమించాలని, టోల్‌ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. కల్తీల నిరోధానికి సంబంధించి ముందుగా క్యూర్ ప్రాంతాన్ని పై□ట్ ప్రాజెక్టుగా తీసుకోవాలని కూడా ఆదేశించారు. ఇక్కడ నిబంధనలు అమలు చేసి వాటి అమలులో వచ్చే లోటుపాట్ల ఆధారంగా ముందుకు సాగాలని సీఎం సూచించారు. సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, డీజీపీ సి.వి.ఆనంద్, సీఎం సలహాదారు, ఎక్స్ ఆఫీషియో స్పెషల్ చీఫ్ సెక్రటరీ కె.రామకృష్ణారావు, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీలు వి.శేషాద్రి, ఎస్.శ్రీధర్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ కు ఇక డెత్ డిక్లరేషనే

**మొదటిపేజీ తరువాయి**

(రాజకీయ మరణ శాసనం) రాయడానికి సిద్ధంగా ఉందని కేటీఆర్ హెచ్చరించారు. శనివారం సరూర్ నగర్ లో జరిగిన యువసంగ్రామం సదస్సులో మాట్లాడిన కేటీఆర్, 60 ఏళ్లు తెలంగాణ నెత్తురు రుచి మరిగిన కాంగ్రెస్.. కొత్త డూప్లికేట్ రూపాల్లో వచ్చి నకిలీ ప్రేమను కురిపించి యువతను బలిపీఠం ఎక్కించిందని ఆవేదన వ్యక్తం చేశారు.

రాహుల్ గాంధీ ప్రచారం చేసుకునే 'మొహబ్బత్ కీ దుకాన్' (ప్రేమ దుకాణం) తెలంగాణ యువత పాలిట 'గద్దారీ కా మకాన్' (ద్రోహుల ఇల్లు) గా మారిందని కేటీఆర్ విమర్శించారు. రాహుల్ కు తెలుగు రాదు కాబట్టి, తెలంగాణ యువత పడుతున్న వేదనను ఆయనకు అర్థమయ్యే భాషలోనే చెపుతానంటూ హిందీలో మాట్లాడారు. మూడేళ్ల క్రితం అశోక్ నగర్ చౌరస్తాలో ఛాయ్ తాగుతూ నిరుద్యోగులతో దిగిన ఫోటోలు, ఇచ్చిన జూటా హామీలు గుర్తున్నాయా? అని రాహుల్ గాంధీని ప్రశ్నించారు. దేశమంతా రాజ్యాంగం పట్టుకుని ప్రజాస్వామ్యం గురించి మాయమాటలు చెప్పే రాహుల్ గాంధీ తెలంగాణలోని నిరుద్యోగుల వీపుల పైన పోలీస్ లాఠీలు మోగుతుంటే...అక్రమ కేసులతో ఆడబిడ్డలను కూడా చూడకుండా అణిచివేస్తుంటే ఏం చేస్తున్నారని కేటీఆర్ ప్రశ్నించారు. తెలంగాణలో జరుగుతున్న అప్రజా స్వామిక అరాచక అణిచివేత చూడకుండా కళ్ళు మూసుకొని ఢిల్లీలో గుడ్డి గుర్రాల పండ్లు తోముతున్నారా అని ప్రశ్నించారు.

**జరుగుతున్నదంతా లూటీఫికేషన్**

ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ ఇచ్చిన 'యూత్ డిక్లరేషన్' హామీల పరిస్థితి ఏమైందని రాహుల్ గాంధీని కేటీఆర్ ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే ఇస్తామన్న 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఏమయ్యాయో చెప్పాలన్నారు. జాబ్ క్యాలెండర్ తో పాటు 4,000 నిరుద్యోగ భృతి ఏదని ప్రశ్నించారు. లక్షలాది మంది అభ్యర్థులు కొలువుల కోసం రోడ్లపైకి వస్తుంటే, ఈ ప్రభుత్వం ఉద్యోగాల 'నోటిఫికేషన్' ఇవ్వడం పక్కనబెట్టి, కేవలం 'లూటీఫికేషన్' (దోపిడీ) లో మునిగిపోయిందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో 'ఓటు కొట్టు.. జాబ్ పట్టు' అని పత్రికల మొదటి పేజీల్లో ఫుల్ పేజ్ ప్రకటనలు ఇచ్చిన కాంగ్రెస్, నేడు ఏడాది దాటినా జాబ్ క్యాలెండర్ ఊసే ఎత్తడం లేదన్నారు. అశోక్ నగర్, దిల్ షుక్ నగర్ వేదికగా కొలువులు అడుగుతున్న నిరుద్యోగులపై రేవంత్ రెడ్డి సర్కార్ లాఠీఛార్జీలు, అర్ధరాత్రి అరెస్టులతో దమనకాండ సాగిస్తోందని మండిపడ్డారు. ఉద్యోగాలు అడిగితే ఎండ్రిన్ తాగి చావండి, బావిలో దూకండి అన్న రేవంత్ అహంకారానికి రాబోయే రోజుల్లో యువత ఘోరి కట్టడం ఖాయమన్నారు.

**రేవంత్ రెడ్డికి కేటీఆర్ బహిరంగ సవాల్**

బీఆర్ఎస్ ఇచ్చిన ఉద్యోగాలను తమ ఖాతాలో వేసుకుంటూ క్రెడిట్ చోరీ చేస్తున్న రేవంత్ రెడ్డికి కేటీఆర్ బహిరంగ సవాల్ విసిరారు. కొత్త నోటిఫికేషన్లు ఇచ్చి 70 వేల ఉద్యోగాలు భర్తీ చేసినట్లు రేవంత్ రుజువు చేస్తే.. తాను శాశ్వతంగా రాజకీయ సన్యాసం తీసుకుంటానని కేటీఆర్ సవాల్ చేశారు. ఉద్యోగాలపై కాంగ్రెస్ నాయకులు కాకి లెక్కలు చెప్తూ నిరుద్యోగులను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ మోసాలను చూస్తూ కూడా మేధావులు మౌనంగా ఉండడం ఆవేదన కలిగిస్తోందన్నారు. జీనా హై తో మర్నా సీఖో.. కదమ్ కదమ్ పర్ లఢ్నా సీఖో అంటూ కొట్లాడిన యువతరం ఆత్మాభిమానాన్ని దెబ్బతీస్తే పాలకుల కుర్చీలు కూలిపోవడం ఖాయమని హెచ్చరించారు. యువతకు ఏ కష్టం వచ్చినా ఒక అన్నగా ఎల్లవేళలా అందుబాటులో ఉంటాను. 2028లో ఖచ్చితంగా మళ్ళీ కేసీఆర్ గారే ముఖ్యమంత్రి అవుతారు. రాబోయే ప్రభుత్వంలో యువత ఆకాంక్షలకు న్యాయం చేసే బాధ్యత నాది" అని కేటీఆర్ భరోసా ఇచ్చారు. ఈ రోజు యువతను దారుణంగా మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ వైఖరిని కూడా నిరుద్యోగుల తల్లిదండ్రులు అర్థం చేసుకోవాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. పంటలకు నీళ్లు అడిగితే కోసి నెత్తురు చల్లుకోండి అంటున్నాడు మరోవైపు బిడ్డలు కొలువులు అడిగితే ఎండ్రిన్ తాగి చాగ తాగండి బాయిలో దూకండి అంటున్నారు. ఇంతటి ఉన్మాదం, అహంకారం తలకెక్కిన దుర్మార్గుడికి ఓట్లు వేసిన విషయాన్ని గుర్తుంచుకొని తగిన సమయంలో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. గ్రూప్1 ఉద్యోగాల భర్తీ నుంచి మొదలుకొని డీఎస్సీ వరకు అన్ని అంశాల్లో చెప్పిన మాటలు మరిచి నిరుద్యోగులను మోసం చేస్తున్న రేవంత్ రెడ్డిని నిలదీస్తే నిరుద్యోగులను పెయిడ్ ఆర్టిస్టులు శంఖిణులు అంటూ అడ్డగోలుగా అవమానకరంగా మాట్లాడారని కేటీఆర్ గుర్తు చేశారు. డీఎస్సీ మెగా డీఎస్సీ వేస్తా అన్న రేవంత్ రెడ్డి, వేసిన డీఎస్సీ కూడా ఇంత అడ్డగోలుగా మాట్లాడుతున్న రేవంత్ రెడ్డి అహంకారం, బలుపు మాటలను తెలంగాణ యువత మరిచిపోదన్న విషయం గుర్తుంచుకోవాలన్నారు. యూనివర్సిటీ విద్యార్థులను బీరు బిర్యానీ బ్యాచ్ అంటూ అడ్డగోలుగా మాట్లాడిన రేవంత్ రెడ్డి సెంట్రల్ యూనివర్సిటీ, ఉర్దూ యూనివర్సిటీ భూములను కూడా అమ్ముకొని రియల్ ఎస్టేట్ బ్రోకర్ మాదిరిగా వ్యవహరిస్తున్నారు అన్నారు. రేవంత్ రెడ్డి తాను నమ్ముకున్న హిట్లర్ కంటే దారుణమైన ముగింపును చూడబోతున్నారన్నారు. మేము అధికారంలో ఉన్నప్పుడు పది సంవత్సరాల కాలంలో ఉద్యోగాల భర్తీ విషయంలో చాలా సిన్సియర్ గా పని చేశామన్నారు. 2,32,000 ఉద్యోగాల భర్తీ ప్రక్రియను ప్రారంభించామని, దీంతోపాటు దాదాపు 27 లక్షల ప్రభుత్వ ప్రైవేట్ ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించామన్నారు. అయితే టీఎస్పీఎస్సీ వంటి వ్యవహారంలో పేపర్ లీక్ వ్యవహారంలో మరింత వేగంగా స్పందించాల్సి ఉండేదని కేటీఆర్ అన్నారు. గతంలో ఏవైనా తప్పులు జరిగి ఉంటే వాటిని సవరించుకుంటామని, ఖచ్చితంగా వచ్చే ఎన్నికల తర్వాత ఏర్పడే ప్రభుత్వంలో యువత ఆలోచనలకు, అవకాశాలకు మరింత ప్రాధాన్యత ఇస్తామన్నారు. అదేదో పేపర్ లీక్ అయిందంటూ అడ్డగోలుగా ప్రాపగండా చేశారన్నారు. 1,62,000 ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిన తాము ఏనాడు గొప్పలు చెప్పుకోలేదన్నారు. ఈ రోజు కాంగ్రెస్ పాలనలో చందాలు దందాలు అనే కల్చర్ నడుస్తుంది, అని పారిశ్రామికవేత్తల తలలకు తుపాకులు పెట్టి డబ్బులు వసూలు చేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు, అందుకే ఐటీ ఉద్యోగాలతోపాటు ప్రైవేట్ రంగంలోనూ ఉపాధి అవకాశాలు పోతున్నాయని కేటీఆర్ అన్నారు.మరోవైపు బీజేపీ తెలంగాణకు వచ్చే పెట్టుబడులను పరిశ్రమలను తన్నుకు పోతున్నదని, ఇదేనా జాతీయవాదం అని ప్రశ్నించారు. ఒక విద్యార్థిగా అనేక పరీక్షలు రాసి పూణే తోపాటు న్యూయార్క్ యూనివర్సిటీ వరకు సీట్లు సాధించి ఎవరి పైరవీలు లేకుండా ఉద్యోగం సాధించుకున్న తనకు ఉద్యోగ సాధన ఎత కష్టమైనదో దాని కోసం ఎన్ని కష్టాలు పడాల్సి వస్తుందో తెలుసు అన్నారు. కానీ ఎలాంటి ఉద్యోగాల కోసం ఒక్క రోజు కూడా ప్రయత్నం చేయని రేవంత్ రెడ్డి, బండి సంజయ్ లాంటి వాళ్లు అడ్డగోలుగా విద్యార్థుల పై మాట్లాడుతున్న అంశంపై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. టి హబ్ స్టార్టప్ అయిన స్కైరూట్ సంస్థ ఈ రోజు ప్రయోగించిన మొదటి రాకెట్ ప్రయోగానికి సంబంధించిన విజయాన్ని అందరూ అభినందించాలని కోరారు. ఈ సందర్భంగా నిరుద్యోగ యువత కాంగ్రెస్ తమకు చేసిన ద్రోహాన్ని వివరించారు.

# బహదూర్‌గూడ వద్ద తీవ్ర ఉద్రిక్తత

**రంగారెడ్డి, జూలై 18, సిరి న్యూస్:**

శంషాబాద్ మండలం బహదూర్‌గూడలో ఉద్రిక్తత నెలకొంది. బుల్లెట్ ట్రైన్ కోసం భూములు ఇచ్చేందుకు రైతులు నిరాకరిస్తున్నారు. బహదూర్ గూడా భూముల దగ్గరకు హైడ్రా అధికారులు భారీగా చేరుకున్నారు. భూముల వ్యవహారంలో ఐదు రోజులుగా రైతుల ఆందోళన కొనసాగుతోంది. స్పష్టమైన హామీ ఇచ్చాకే భూములు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో..బహదూర్‌గూడ భూముల జోలికొస్తే ఖబడ్దార్ అంటూ రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్‌చార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి హెచ్చరించారు. హైడ్రా కానీ రాష్ట్ర ప్రభుత్వం కానీ ప్రజల కోసం పనిచేస్తుందని అనుకున్నాం. కానీ మీరు బ్లాక్ మెయిలర్‌లు.. ప్రజలను భయపెట్టడానికి వచ్చిన హైడ్రా అంటూ విరుచుకుపడ్డారు. బహదూర్‌గూడా భూములపై స్టేటస్‌కో ఉన్నందున జిల్లా కలెక్టర్ కోర్టు అనుమతి లేకుండా భూముల జోలికి వస్తే ఊరుకునేది లేదని, ప్రజాక్షేత్రంలో నిలబెడతామని హెచ్చరించారు. బహదూర్‌గూడలో చేపట్టిన రైతు నిరసన ఐదో రోజుకు చేరింది. రైతులకు ఈరోజు మద్దతుగా కార్తీక్ రెడ్డి నిలబడ్డారు. బహదూర్‌గూడలోని వ్యవసాయ పొలాలను తరతరాలుగా సాగు చేసుకుంటూ వస్తున్న ప్రజల నుంచి బులెట్ ట్రైన్ పేరుతో లాక్కోవాలని చూస్తున్నది.. కానీ ముమ్మాటికి రైతుల పక్షాన ఉండి పోరాడతాం.. ఎక్కడికైనా వెళతాం కానీ రైతుల భూములను ఇచ్చే ప్రసక్తి లేదంటూ ప్రభుత్వానికి సవాల్ విసిరారు. రైతులను పిలిచి బెదిరించి భూములను తీసుకునే ప్రయత్నం చేస్తున్నారని తెలిసింది. కానీ బీఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన నిలబడుతుందని, ఎట్టి పరిస్థితుల్లో రైతులకు అన్యాయం జరగకుండా చూస్తామని హామీ ఇచ్చారు. రెండేళ్ల తర్వాత కేసీఆర్ ప్రభుత్వం రాబోతుంది కాబట్టి బహదూర్‌గూడ రైతులు ఎట్టి పరిస్థితుల్లో ఆందోళన చెందొద్దని, అందరికీ ఆయన చేతుల మీ దుగా పట్టా, పాసు పుస్తకాలు ఇప్పిస్తామని కార్తీక్ హామీ ఇచ్చారు.

# 21న బల్కంపేట ఎల్లమ్మ కల్యాణోత్సవం

**మొదటిపేజీ తరువాయి**

ఎల్లమ్మ ఆలయం వద్ద వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సక్షలో ఏర్పాట్లపై చర్చించారు. ఈ వేడుకలకు మన రాష్ట్రం నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా లక్షలాది మంది భక్తులు తరలివస్తారని వెల్లడించారు. తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, వైద్య సదుపాయాలు, ట్రాఫిక్ నియంత్రణ తదితర ఏర్పాట్లను చేపట్టాలని సూచించారు. ప్రజలు సంతోషంగా జరుపుకునే వేడుకకు ఆంక్షలు పెట్టి ఇబ్బందులు పెట్టొద్దని అధికారులకు స్పష్టం చేశారు. ఆలయ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా ప్రత్యేక అదనపు పారిశుద్ధ్య సిబ్బందిని నియమించాలని, నిరంతర పర్యవేక్షణ జరపాలని ఆదేశించారు. భక్తులు తోపులాటకు గురికాకుండా పటిష్టమైన బారికేడ్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రథోత్సవం సందర్భంగా ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆలయ పరిసరాలలో ప్రత్యేక హెల్త్ క్యాంప్‌లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడి కేసీఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత బల్కంపేట ఎల్లమ్మ ఆలయాన్ని ఎంతో అభివృద్ధి చేశామని తెలిపారు. ఈ సమావేశంలో ఆలయ ఈవో వినోద్ రెడ్డి, డీసీ సుజాత, వాటర్ వర్క్స్ జీఎం సతీష్, ఎలక్ట్రికల్ డీఈ కిషోర్, ఆర్ అండ్ బి డీఈ మనోహర్, లా అండ్ ఆర్డర్ సీఐ శ్రీనివాస్ రెడ్డి, ట్రాఫిక్ సీఐ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో సవాళ్లకు సర్కారు సిద్ధం

**మొదటిపేజీ తరువాయి**

సరఫరాను అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రస్తుతం అమలులో ఉన్న గృహజ్యోతి పథకం వల్ల డిస్కంల ఆర్థిక స్థితి మెరుగుపడిందని, అదే ఉత్సాహంతో ప్రభుత్వ శాఖల నుంచి రావాల్సిన పెండింగ్ బకాయిలను కూడా వేగంగా వసూలు చేయాలని ఆయన అధికారులను నిర్దేశించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ, విద్యుత్ పంపిణీలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వాడకాన్ని పెంచడం ద్వారా లోపాలను తక్షణమే గుర్తించాలని సూచించారు. విద్యుత్ అంతరాయం కలిగిన వెంటనే స్పందించేలా 108 తరహాలో పనిచేస్తున్న పవర్ అంబులెన్స్ సేవలను రాష్ట్రవ్యాప్తంగా విస్తరించాలని ఆదేశించారు. గ్రేటర్ హైదరాబాద్ వంటి నగరాల్లో భూమి కొరతను అధిగమించేందుకు మున్సిపల్ శాఖతో సమన్వయం చేసుకుని ఫ్లైఓవర్ల కింద సబ్‌స్టేషన్లను ఏర్పాటు చేయాలని భట్టి విక్రమార్క ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాలకు సోలార్ విద్యుత్ అందించడం ద్వారా విద్యుత్ ఆదాకు ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. మరోవైపు, రాష్ట్ర ఇంధన అవసరాలను దృష్టిలో ఉంచుకుని సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తిని పెంచాలని ఆయన కోరారు. గత ప్రభుత్వ హయాంలో కొత్త గనుల సాధనలో జాప్యం జరిగిందని, దానివల్ల ఇప్పుడు ఉత్పత్తి సామర్థ్యంపై ప్రభావం పడుతోందని ఆయన పేర్కొన్నారు. తాడిచర్ల2 బ్లాక్‌ను నిర్ణీత కాలపరిమితిలోగా పూర్తి చేయాలని, అలాగే కోయగూడెం3, సత్తుపల్లి2 బ్లాక్‌లను దక్కించుకునేందుకు అధికారులు ప్రత్యేక కార్యాచరణను చేపట్టాలని ఆదేశించారు. ఒడిశాలోని నైనీ బ్లాక్ నుంచి ఇప్పటికే బొగ్గు ఉత్పత్తి ప్రారంభమైందని, భవిష్యత్తులో రాష్ట్ర విద్యుత్ అవసరాలకు ఢోకా లేకుండా చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఎనర్జీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్, ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, జెన్‌కో, డిస్కంల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అధికారులు చేపట్టిన పురోగతిని, ఫీడర్‌డీటీఆర్ మ్యాపింగ్ ప్రక్రియను ఆయన అభినందిస్తూ, రాబోయే సవాల్‌కు తగినట్టుగా ప్రణాళికలను అమలు చేయాలని సూచించారు.



# ఫాల్కన్ గ్రూప్ సీఎండీ అమర్‌దీప్ అరెస్ట్

- **14రోజుల రిమాండ్ విధించిన కోర్టు**

**హైదరాబాద్,జూలై18, సిరి న్యూస్:**

ఫాల్కన్ గ్రూప్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఫాల్కన్ సీఎండీ అమర్‌దీప్ కుమార్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు అరెస్ట్ చేశారు. ఢిల్లీలోని తీహార్ జైలు నుంచి హైదరాబాద్‌కు తీసుకొచ్చి అమర్‌దీప్ అరెస్ట్‌ను చూపించారు. అనంతరం న్యాయస్థానంలో హాజరుపరచగా కోర్టు ఆయనకు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. దీంతో అధికారులు అమర్‌దీప్‌ను చర్లపల్లి సెంట్రల్ జైలుకు తరలించారు. ఫాల్కన్ సంస్థ.. పెట్టుబడిదారులకు 11 శాతం నుంచి 21 శాతం వరకు అధిక లాభాలు ఇస్తామని హామీ ఇచ్చి భారీగా నిధులు సమీకరించినట్లు ఈడీ గుర్తించింది. మొత్తం రూ.4,215 కోట్ల మేర పెట్టుబడులు సేకరించినట్లు వెల్లడించింది. కొత్త పెట్టుబడిదారుల నుంచి వచ్చిన డబ్బుతో పాత పెట్టుబడిదారులకు చెల్లింపులు చేసినట్లు దర్యాప్తులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ గుర్తించింది. ఈ వ్యవహారంలో ఇప్పటివరకు రూ.792 కోట్లను నేర ఆదాయంగా గుర్తించినట్లు తెలిపింది. ఇప్పటికే ఈ కేసులో రంగారెడ్డి జిల్లాలోని ఆస్తులతో పాటు హాకర్ 800ం విమానం సహా రూ.20.6 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ తాత్కాలికంగా జప్తు చేసింది. విచారణకు సహకరించకపోవడంతో సెక్షన్19 కింద అమర్‌దీప్ కుమార్‌ను ఈడీ అరెస్ట్ చేసింది. ఫాల్కన్ మనీలాండరింగ్ కేసులో నిధుల మళ్లింపు, ఇతర నిందితుల పాత్రపైనా ఈడీ దర్యాప్తు కొనసాగుతోంది.

# హోటళ్లు, రెస్టారెంట్లు నేడు రాత్రి 12తర్వాతా పనిచేస్తాయి

- **'ఫిఫా' ప్రత్యక్ష ప్రసారం చేసేందుకు అనుమతి**

**హైదరాబాద్, జూలై 18 , సిరి న్యూస్:**

హైదరాబాద్ నగరంలోని వేలాదిమంది ఫుట్‌బాల్ అభిమానుల విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అర్జెంటీనాస్పెయిన్ మధ్య ఆదివారం జరగనున్న ఫిఫా వరల్డ్‌కప్ ఫైనల్ మ్యాచ్‌ను ప్రత్యక్ష ప్రసారం చేసే హోటళ్లు, రెస్టారెంట్లు, పబ్‌లు, ఇతర సంస్థలకు ప్రత్యేక అనుమతి ఇవ్వాలని నిర్ణయించింది. ఆదివారం అర్ధరాత్రి తర్వాత 12.30 గంటలకు మ్యాచ్ ప్రారంభమవుతుంది. సోమవారం తెల్లవారుజామున ముగిసే వరకు మ్యాచ్‌ను వీక్షించేందుకు అనుమతించింది. ఈ సడలింపులతోపాటు నూతన సంవత్సర వేడుకల సందర్భంగా అమలు చేసే భద్రతా నిబంధనలను పోలీస్, ట్రాఫిక్ అధికారులు యథాతథంగా అమలు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోనున్నారు

# ఆయిల్ పామ్ కోసం ఏకమవుదాం

**హైదరాబాద్,జూలై18, సిరి న్యూస్:**

కేంద్రంపై ఉమ్మడిగా ఒత్తిడికి దక్షిణాది రాష్ట్రాల వ్యవసాయ మంత్రులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లేఖ రాశారు. ఆయిల్ పామ్ రైతుల కోసం దక్షిణాది రాష్ట్రాలు ఏకమవ్వాలని కోరారు. ప్రధాని మోదీని కలిసి ఆయిల్ పామ్ రైతుల సమస్యలు వినిపిద్దామన్నారు. ఆయిల్ పామ్‌కు కనీస హా ధర రూ.25 వేలుగా నిర్ణయించాలని డిమాండ్ చేశారు. లేదంటే క్రూడ్ పామ్ ఆయిల్ దిగుమతి సుంకాన్ని 44 శాతానికి పునరుద్ధరించాలన్నారు. దిగుమతి సుంకాల తగ్గింపుతో రైతులకు భారీ నష్టం వాటిల్లుతోందని మంత్రి తెలిపారు. దేశ ఆయిల్ పామ్ సాగులో 75 శాతం వాటా దక్షిణాది రాష్ట్రాలదే అని చెప్పుకొచ్చారు. రైతులకు స్థిర ఆదాయం కోసం కేంద్రం తక్షణ జోక్యం అవసరమన్నారు. వంటనూనెల స్వయం సమృద్ధి లక్ష్యానికి రైతుల రక్షణ కీలకమన్నారు. ఆయిల్ పామ్ రైతుల ప్రయోజనాల కోసం దక్షిణాది రాష్ట్రాలు కలిసిరావాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు.

# విక్రమ్-1 విజయం శాస్త్రవేత్తల ప్రతిభకు నిదర్శనం

**మొదటిపేజీ తరువాయి**

ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఇస్రో, విక్రమ్1 బృందానికి, మన దేశ శాస్త్రవేత్తలకు పార్టీ రాష్ట్ర శాఖ పక్షాన, వ్యక్తిగతంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఆఖరి నిమిషంలో సాంకేతిక సమస్య తలెత్తినా అధైర్యపడకుండా 35 నిమిషాల్లోనే ఆ లోపాన్ని సరిచేసి రాకెట్‌ను విజయవంతంగా నింగిలోకి పంపడం శాస్త్రవేత్తల అమోఘమైన ప్రతిభకు, పట్టుదలకు నిదర్శనమన్నారు. యావత్ భారతదేశం గర్వించేలా మన శాస్త్రవేత్తలు ఈ రోజు సరికొత్త రికార్డు సృష్టించారన్నారు. రోదసి రంగంలో సరికొత్త ప్రయోగానికి శ్రీకారం చుట్టిన ఈ విక్రమ్1ను రూపొందించిన 'స్కైరూట్' ప్రైవేటు సంస్థ హైదరాబాద్‌కు సమీపంలోనే ఉండటం మన తెలంగాణ ప్రజలకు, దేశ ప్రజలకూ ఎంతో గర్వకారణమని కొనియాడారు. ప్రధాని నరేంద్ర మోదీ తీసుకొచ్చిన 'మేక్ ఇన్ ఇండియా', 'మేడిన్ ఇండియా' నినాదాల లక్ష్యాలను పూర్తి చేయడంలో నేడు గగనతలంలోకి దూసుకెళ్లిన ఈ స్కైరూట్ సంస్థ ప్రయోగ సత్ఫలితాలే నిదర్శనమన్నారు. ప్రధాని మోదీ ఈ ప్రయోగాన్ని వీక్షించడమే కాక శ్రీహరికోటలో ఉన్న శాస్త్రవేత్తలను ఫోన్ ద్వారా అభినందింరని తెలిపారు. ప్రధాని చూపిన ఈ చొరవ శాస్త్రవేత్తలలో సరికొత్త ఉత్తేజాన్ని నింపుతుందని, మన దేశం మరిన్ని అద్భుత ప్రయోగాలకు నిలయంగా మారుతుందనడంలో ఎలాంటి సందేహం లేదని ఆయన అన్నారు. అంతరిక్ష రంగానికి, సరికొత్త పరిశోధనలకు మోదీ ప్రభుత్వం అందిస్తున్న అపారమైన ప్రోత్సాహం, నిరంతర మద్దతు వల్లే నేడు ఇలాంటి అద్భుతాలు సాధ్యమవుతున్నాయన్నారు. శాస్త్రసాంకేతిక రంగాల్లో దేశ స్వయంసమృద్ధికి, నవ భారత ప్రగతికి ఈ ప్రయోగం మరింత ఊతాన్ని ఇస్తుందన్నారు. 'స్కైరూట' భవిష్యత్తులో మరిన్ని కొత్త ప్రయోగాలకు శ్రీకారం చుట్టాలని, విజయవంతం కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు రామచందర్‌రావు అన్నారు.



# సూపర్ ఎల్ నినోను ఎదుర్కొనేందుకు సన్నద్ధం

**హైదరాబాద్, జూలై 18, సిరి న్యూస్ :**

వాతావరణ మార్పుల కారణంగా నిపుణులు హెచ్చరిస్తున్న సూపర్ ఎల్ నినో పరిస్థితులు దేశవ్యాప్తంగా, ముఖ్యంగా తెలంగాణలో వర్షపాతం, జలవనరులపై ప్రభావం చూపే అవకాశముందని నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం ముందస్తు కార్యాచరణతో పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో సింపోజియం సంస్థ ఆధ్వర్యంలో వాతావరణ మార్పులు అంశంపై శనివారం నిర్వహించిన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణలో వాతావరణ మార్పుల ప్రభావం ఇప్పటికే స్పష్టంగా కనిపిస్తోందన్నారు. గతంలో నమోదైన వర్షపాతం నమూనాల ఆధారంగా ఇకపై జలవనరుల ప్రణాళికలు రూపొందించడం సాధ్యం కాదని, మారుతున్న వాతావరణ పరిస్థితులకనుగుణంగా నీటి నిర్వహణలో కొత్త వ్యూహాలను అవలంబించాల్సిన అవసరం ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రెండున్నరేళ్లపాటు రాష్ట్రానికి అనుకూలమైన వర్షపాతం నమోదై రిజర్వాయర్లు సమృద్ధిగా నిండాయని, సాగు, తాగునీటి అవసరాలు సాఫీగా నెరవేరాయని తెలిపారు. అయితే ప్రస్తుత వర్షాకాలంలో వర్షాభావ పరిస్థితులు స్పష్టంగా కనిపిస్తున్నాయని, రిజర్వాయర్లలో నీటి నిల్వలు ఆశించిన స్థాయిలో లేవని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలకు, రైతులకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని చెప్పారు.వర్షాభావం తీవ్రరూపం దాల్చిన తర్వాత స్పందించడం కాక ముందుగానే పరిస్థితులను అంచనా వేసి చర్యలు తీసుకునే విధానాన్ని ప్రభుత్వం అనుసరిస్తోందని మంత్రి ఉత్తమ్ తెలిపారు. నీటిపారుదల, వ్యవసాయం, తాగునీరు, పౌర సరఫరాల శాఖలు సమన్వయంతో ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళికలను అమలు చేస్తున్నాయని చెప్పారు. రిజర్వాయర్ల నిర్వహణలో రియల్‌టైమ్ డేటా వినియోగం, శాస్త్రీయ నిర్ణయాలు, శాఖల సమన్వయంతో ముందుకు వెళ్తున్నట్లు వెల్లడించారు.

**పాలనకు ఇదే అసలైన పరీక్ష**

వాతావరణ మార్పుల వల్ల ఏర్పడుతున్న అనిశ్చిత పరిస్థితుల నుంచి రైతులను రక్షించగలగడమే ప్రభుత్వాల అసలైన పరీక్ష అని మంత్రి పేర్కొన్నారు. వాతావరణ మార్పులు జలవనరులపై ప్రభావం చూపుతాయా లేదా అన్నది ప్రశ్న కాదని, ఆ మార్పులకు అనుగుణంగా ప్రభుత్వ వ్యవస్థలు ఎంత వేగంగా మారుతున్నాయన్నదే అసలు సవాల్ అని వ్యాఖ్యానించారు.

**ఆర్థిక వ్యవస్థకు నీరే పునాది**

నీటిని కేవలం పంపిణీ చేసే వనరుగా కాక ఆహార భద్రత, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ, రాష్ట్ర అభివృద్ధికి పునాదిగా చూడాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. నీటి నిర్వహణలో లోపాలు ఏర్పడితే వ్యవసాయం, పరిశ్రమలు, పట్టణాభివృద్ధి, పెట్టుబడులు, దీర్ఘకాలిక ఆర్థికాభివృద్ధిపై తీవ్ర ప్రభావం పడుతుందని హెచ్చరించారు.

**హైదరాబాద్‌కు దీర్ఘకాలిక తాగునీటి భద్రత**

హైదరాబాద్ నగరానికి గోదావరి, కృష్ణా నదుల నుంచి తాగునీటిని అందించే దీర్ఘకాలిక ప్రణాళికలను గత ప్రభుత్వాలు అమలు చేయగా, ప్రస్తుత ప్రభుత్వం వాటిని మరింత బలోపేతం చేస్తోందన్నారు. అయితే భూగర్భ జలమట్టాలు గణనీయంగా పడిపోవడం ఆందోళనకరమని అన్నారు. ఒకప్పుడు 50 నుంచి 100 అడుగుల లోతులో లభించిన భూగర్భ జలం ప్రస్తుతం అనేక ప్రాంతాల్లో వెయ్యి అడుగుల లోతుకు చేరుకున్నట్లు చెప్పారు. వర్షపు నీరు భూగర్భంలోకి చేరేలా భారీ స్థాయిలో వర్షపు నీటిని ఒడిసి పట్టుకోవడాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని తెలిపారు. పట్టణాల్లో పెరుగుతున్న కాంక్రీటీకరణ వల్ల భూగర్భ జలాల పునరుద్ధరణ తగ్గిపోవడంతో వర్షపు నీటి సంరక్షణ అత్యవసరమైందన్నారు. హైదరాబాద్‌లో చెరువులు, నీటి వనరులు, సహజ కాలువలను పరిరక్షించేందుకు హైడ్రా వ్యవస్థను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. గతంలో జరిగిన ఆక్రమణల వల్ల నగరంలో వరద ముప్పు పెరిగిందని, ప్రస్తుతం చెరువుల పునరుద్ధరణ, ఆక్రమణల తొలగింపు, సహజ డ్రైనేజీ వ్యవస్థల పరిరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి ఉత్తమ్ తెలిపారు.

## వనదుర్గా మాతను దర్శించుకున్న సినీ నటుడు మంచు విష్ణు



**పాపన్నపేట, జూలై18 సిరి న్యూస్ :**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీఏడుపాయల వనదుర్గామాతను శనివారం రోజు మా అసోసియేషన్ అధ్యక్షులు, సినీనటుడు మంచు విష్ణు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. మంచు విష్ణు ఏడుపాయలకు చేరుకోగానే అదనపు కలెక్టర్ నగేష్ మొక్కను అందించి స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన, అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ చరిత్ర , ప్రాముఖ్యాన్ని అదనపు కలెక్టర్ నగేష్ మంచు విష్ణు కు వివరించారు.ఈకార్య క్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది సూర్య శ్రీనివాస్, పాపన్నపేట పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ ని నో ప్రభావం గురించి రైతులకు అవగాహన కల్పించిన ఎం ఏ ఓ

**వెల్దుర్తి,జులై 18, (సిరి న్యూస్):**





ఎల్ నీ నో ప్రభావం వల్ల సాధారణంగా వర్షపాతం తగ్గడం,అధిక ఉష్ణోగ్రతలు,కరువు పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉంటుందని ఎం ఏ ఓ ఝాన్సీ తెలిపారు.శనివారం వెల్దుర్తి మండలంలోని అన్ని గ్రామాల రైతులకు సర్పంచ్ లకు ఎల్ ని నో ప్రభావం గురించి రైతు వేదికలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎం ఏ వో ఝాన్సీ మాట్లాడుతూ... ఎల్ నినో ప్రభావం పరిస్థితుల్లో తక్కువ నీటితో పెరుగే, తక్కువ వ్యవధిలో కోతకు వచ్చే పంటలను ఎంచుకోవడం మంచిదని,పంటలు వేయడానికి అనుకూలమైన పంటలు జొన్న,సజ్జ,రాగి, పెసర,మినుములు,కంది, సెనగ,నువ్వులు,ఆముదం తక్కువ కాలంలో పండే విత్తన రకాలను ఎంచుకోవాలని తెలిపారు.వర్షం వచ్చిన వెంటనే విత్తనం వేయాలని పొలంలో తేమ నిల్వ ఉండేలా మల్చింగ్ లేదా ఇతర తేమ సంరక్షణ పద్ధతులను పాటించాలని డ్రిప్ వంటి నీటి పొదుపు పద్ధతులను ఉపయోగిస్తే ప్రయోజనం కలుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ సర్పంచులు, ఆదర్శ్, భూపాల్ రెడ్డి, మండల సర్పంచ్ల ఫోరం ఉపాధ్యక్షుడు రంగారెడ్డి, నరసింహారెడ్డి, ఏవో మజీద్ అలీ రైతులు హనుమంత్ రెడ్డి, మురళి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల విద్యాభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర కీలకమన్న మండల విద్యాధికారి



**వెల్దుర్తి, జులై 18, (సిరి న్యూస్ ):**

పి ఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్దుర్తి లో శనివారం హెచ్ ఓ డి సాంబయ్య అధ్యక్షతన తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వెల్దుర్తి మండల విద్యాధికారి శ్రీ బుచ్చ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులు, తల్లిదండ్రులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థుల విద్యాభివృద్ధిలో తల్లిదండ్రుల భాగస్వామ్యం ఎంతో కీలకమని, ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో పాటు నిత్యం పాఠశాలకు హాజరుకావాలని సూచించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య మాట్లాడుతూ పాఠశాలలో అమలవుతున్న విద్యా కార్యక్రమాలు, విద్యార్థుల అభ్యాస పురోగతి, హాజరు శాతం పెంపు కోసం చేపడుతున్న చర్యలను తల్లిదండ్రులకు వివరించారు.కార్యక్రమంలో భాగంగా గత జూన్ నెలలో 100% హాజరు నమోదు అయిన విద్యార్థులకు మండల విద్యాధికారి శ్రీ బుచ్చ నాయక్ ప్రధానోపాధ్యాయులు సాంబయ్య,చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరై ఉత్తమ ప్రతిభ కనబరచాలని విద్యార్థులను ప్రోత్సహించారు.ఈ సమావేశంలో ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రభుత్వ పాఠశాలల నుంచే గొప్ప విజయాలు సాధ్యం.

- **సంపాదనలో కొంత భాగాన్ని సమాజానికి వెచ్చించడం ప్రతి ఒక్కరి బాధ్యత.**
- **చేగుంటలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరుకు కృషి చేస్తా ..**
- **మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి.**

**మెదక్, (చేగుంట) జూలై 18 (సిరి న్యూస్)**




ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు పెద్ద లక్ష్యాలు నిర్దేశించుకుని క్రమశిక్షణతో కష్టపడితే దేశంలోనే అత్యున్నత స్థానాలను చేరుకోవచ్చని శక్తి ( కార్మిక, ఉపాధి, శిక్షణ & ఫ్యాక్టరీలు) మరియు గనుల శాఖ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి అన్నారు.మెదక్ జిల్లా చేగుంట ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో శనివారం surfay School Kits ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి పాల్గొని విద్యార్థులకు ఉచిత స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇప్పుడు బ్లాక్‌బోర్డు మాత్రమే కాదు, ప్రపంచాన్ని చూసే అవకాశాలు ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కష్టపడి చదివి ఐఐటీలు, మెడికల్, ఇంజినీరింగ్ వంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో సీట్లు సాధిస్తున్నారని చెప్పారు. చేగుంట పాఠశాల నుంచే ఇద్దరు విద్యార్థులు ఐఐఐటీలో ప్రవేశం పొందడం ఉపాధ్యాయుల నిబద్ధతకు నిదర్శనమని కొనియాడారు. ప్రతి విద్యార్థి జీవితంలో ఒక స్పష్టమైన లక్ష్యం ఉండాలని, డాక్టర్, ఐఏఎస్, ఇంజనీర్ లేదా ఇతర ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధన కోసం కృషి చేయాలని సూచించారు. విజయవంతమైన వ్యక్తుల్లో కనిపించే ప్రధాన లక్షణం క్రమశిక్షణేనని, చదువుతో పాటు కష్టపడి పనిచేసే అలవాటు పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని తెలిపారు. విద్యార్థులకు మెరుగైన తరగతి గదులు, మరుగుదొడ్లు, ఇతర సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం, కార్పొరేట్ సామాజిక బాధ్యత (CSR) నిధులు, స్వచ్ఛంద సంస్థలు కలిసి పనిచేయడం అభినందనీయమన్నారు. విద్యాభివృద్ధికి సేవలందిస్తున్న సంకల్ప్ సంస్థను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. ఇప్పటివరకు వేలాది మంది విద్యార్థులకు చదువుకు నేందుకు సహాయం అందించడంతో పాటు, ఉన్నత విద్య కొనసాగించాలనుకునే విద్యార్థులకు అండగా నిలుస్తామని ప్రకటించడం గొప్ప సామాజిక బాధ్యతగా అభివర్ణించారు. తన తండ్రి వెంకటస్వామి స్ఫూర్తితోనే సమాజానికి తిరిగి ఇవ్వాలనే భావన అలవడిందని మంత్రి తెలిపారు. వ్యాపారంలో విజయం సాధించిన తర్వాత పెద్దపల్లి పార్లమెంట్ నియోజకర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఫర్నిచర్, ఇతర మౌలిక వసతులు కల్పించడం ప్రారంభించానని చెప్పారు. సంపాదనలో కొంత భాగాన్ని సమాజానికి వెచ్చించడం దాతృత్వం కాదని, అది ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. విద్యతో పాటు నైపుణ్యాభివృద్ధి కూడా నేటి కాలంలో అత్యంత కీలకమని మంత్రి పేర్కొన్నారు. కృత్రిమ మేధ విస్తరిస్తున్న నేపథ్యంలో సంప్రదాయ ఉద్యోగాల్లో మార్పులు వస్తున్నాయని, అందుకే రాష్ట్ర ప్రభుత్వం అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా యువతకు ఆధునిక నైపుణ్య శిక్షణ అందిస్తోందన్నారు. TOMCOM ద్వారా విదేశీ భాషా శిక్షణతో పాటు దేశీయ, అంతర్జాతీయ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు.చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయని మంత్రి పేర్కొన్నారు. విద్యార్థులు చదువులో రాణించడమే కాకుండా తల్లిదండ్రులను గౌరవిస్తూ మంచి విలువలతో ఎదగాలని సూచించారు. చేగుంట ప్రాంత ప్రజల చిరకాల కోరిక అయిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, డిగ్రీ కళాశాల మంజూరుకు కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఇంటర్మీడియట్ కళాశాల ప్రిన్సిపాల్, Sureify మేనేజింగ్ డైరెక్టర్, సంకల్ప్ సంస్థ ప్రతినిధులు, దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, చేగుంట సర్పంచ్, ఉపసర్పంచ్, మార్కెట్ కమిటీ చైర్మన్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.







## ఎల్ - నినో తో తక్కువ వర్షపాతం నమోదు

- **భూగర్భ జల మట్టం తగ్గే అవకాశం**

**చిలిపిచెడ్ జూలై 18 , (సిరి న్యూస్):**



ఎల్ - నినో (EL-NINO) వలన ఏర్పడే వర్షాభావ పరిస్థితుల పైన మండలంలో శిలాం పల్లి రైతు వేదికలో శనివారం రైతులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు స్పెషల్ ఆఫీసర్ నిత్యానంద్ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి వి రాజశేఖర్ కెవికె సైంటిస్ట్ రవి మాట్లాడుతూ ఎల్ - నినో (EL -NINO) వలన ఏర్పడే వర్షాభావ పరిస్థితుల వలన వర్షపాతం తక్కువగా నమోదు అయ్యే అవకాశం ఉంది కాబట్టి దీని ఫలితంగా భూగర్భ జల మట్టం తగ్గే అవకాశం ఉంది. అధిక నీరు అవసరం ఉన్న వరి పంట ( నీటి అవసరం :1100- 1250 మిల్లీ మీటర్ ) కి బదులుగా ప్రత్యామ్నాయ పంటలు అయిన అపరాలు, చిరుధాన్యలు, వేరుశనగ జొన్న, కూరగాయలు ( నీటి అవసరం : 200-350 మిల్లీ మీటర్ ) మొదలగు పంటలు సాగు చేసుకోవాలని సూచించారు, ఒక ఎకరం వరి పండించే నీటితో మూడు ఎకరాల ఆరుతడి పంటలు పండించవచ్చు అని తెలిపారు .ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శివ ప్రసాద్ , ఎంపీడీవో ప్రశాంత్ PACS చైర్మన్ ధర్మ రెడ్డి గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, ప్రజాప్రతినిధులు ఆర్ ఐ శ్రీహరి ఏఈఓ కృష్ణవేణి వివిధ గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.

## 'జీవీఆర్' సేవలు భేష్ అందోలు ఎంఈఓ బండి కృష్ణ





- **ఉత్తమ విద్యార్థులకు నగదు ప్రొత్సహకాలు అందజేత**
- **భవిష్యత్తులో మంచి ఫలితాలు సాధించాలి: జిల్లా పీ ఆర్ టీ యూ అధ్యక్షుడు మాణయ్య**

**జోగిపేట, జూలై 18, (సిరి న్యూస్):**

జోగిపేట బాలుర ఉన్నత పాఠశాలలో 2025-26 సంవత్సరంలో పదవతరగతిలో మంచి మార్కులు సంపాదించిన ఉత్తమ విద్యార్థులకు జీవీఆర్ ఛారిటబుల్ ట్రస్టు ద్వారా నలుగురు విద్యార్థులకు నగదు బహుమతులతో పాటు డిక్షనరీని అందోలు మండల విద్యాధికారి బండి కృష్ణ, జీవీఆర్ ఛారిటబుల్ చైర్మన్ సీహెచ్.గోవర్ధన్‌రెడ్డి, పీఆర్‌టీయు జిల్లా అధ్యక్షుడు ఎ.మాణయ్యలు పంపిణీ చేసారు. పదవతరగతిలో జేఎస్.జరాద్ రాజు (574), ఎస్.సాత్విక్ (569), బి.ఆకాష్ (565), ఎం.నాగరాజు (565) మార్కులు సంపాదించారు. ఈ సందర్భంగా ఈ విద్యార్థులను ఘనంగా సత్కరించారు. ఎంఈఓ కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులకు ప్రోత్సాహకంగా నగదును జీవీఆర్ ఛారిటబుల్ ట్రస్టు వారు అందజేసి ప్రొత్సహించడం అభినందనీయమన్నారు. గతంలో కూడా ట్రస్టులోని పూర్వ విద్యార్థులు ఎన్నో సామాజిక, సేవా కార్యక్రమాలను చేపట్టారని అన్నారు. పీఆర్‌టీయు జిల్లా అధ్యక్షుడు ఎ.మాణయ్య మాట్లాడుతూ గత కొంత కాలంగా పూర్వ విద్యార్థులు గోవర్ధన్‌రెడ్డి నేతృత్వంలో విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందజేస్తున్నారు. పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహాన్ని కూడా వీరే ఏర్పాటు చేసారన్నారు. ట్రస్టు చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఉత్తమ విద్యార్థులకు నగదు బహుమతులను అందజేస్తామని ప్రకటించారు. ఈ పాఠశాలలో చదువుకున్న తాము పాఠశాల అభివృద్ధికి తమవంతు సహకారాన్ని అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నరేశ్, పీఆర్‌టీయు నాయకులు నరోత్తం, మాంజ్యానాయక్,శేఖర్, ట్రస్ట్ సభ్యులు రాంబాబు బి.వెంకటేశ్వర్, కే.ప్రతాప్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి శంకర్, నర్సింహులు, ధర్మేందర్, రవీందర్ రెడ్డి కొత్త శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# ఆయిల్ ఫామ్ తో అధిక లాభాలు.

- జిల్లాలో రైతులందరూ సుస్థిర వ్యవసాయం దిశగా అడుగులు వేయాలి.
- వరికి ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలు వేయాలి.
- రైతులందరూ మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలపై దృష్టి సారించాలి.
- ఆయిల్ ఫాం పంటతో సమృద్ధిగా లాభాలు.
- మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.



**మెదక్ జూలై 18(సిరి న్యూస్)**

జిల్లాలో రైతులందరూ సుస్థిర వ్యవసాయం దిశగా అడుగులు వేయాలని వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ సాగు చేసి సమృద్ధిగా ఆదాయం గడించాలని మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ వెల్లడించారు.శనివారం శంకరంపేట(ఆర్) మండలం,సూరారం గ్రామంలో రైతులు సత్యనారాయణ,రాజు, జగదీశ్ గార్ల 3 సంవత్సరాలు నిండిన ఆయిల్ పామ్ తోటను సందర్శించి తొలిసారిగా వచ్చిన ఆయిల్ పామ్ పంట కోతను ప్రారంభించారు.

**ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ:**

మెదక్ జిల్లాలో 2023-24 నుండి ఇప్పటివరకు 1857 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు జరిగిందన్నారు.2026-27 సంవత్సరానికి జిల్లాకు 2500 ఎకరాల లక్ష్యంగా నిర్దేశించుకోవడంతో ఇప్పటివరకు 693 ఎకరాలలో రైతులు భూమి సిద్ధం చేసుకోగా, అందులో 354 ఎకరాలలో తోటలు స్థాపించడం జరిగిందని వెల్లడించారు. రైతులందరూ మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలపై దృష్టి సారించాలని, వాటిలో ఆయిల్ పామ్ఒకటని తెలిపారు. దేశంలో ఏ పంటకు లేనివిధంగా ఆయిల్ పామ్ సాగు కొరకు చట్టం ద్వారా ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తుందని అన్నారు.మొక్కలపై రాయితీతో పాటు, 4 సంవత్సరాల పాటు తోట నిర్వహణ మరియు అంతర పంటల సాగు కొరకు రాయితీ సొమ్మును నేరుగా రైతు ఖాతాకు జమ చేయడం జరుగుతుందని అన్నారు. ప్రతి రైతుకు 12-50 ఎకరాల వరకు డ్రిప్ పరికరాలపై రాయితీ ఆయిల్ పామ్ మొక్కలు నాటిన 4 సంవత్సరాల తరువాత ఎకరానికి 10-12 టన్నుల దిగుబడి వస్తుందని . ప్రస్తుతం ఒక టన్ను ఆయిల్ పామ్ గెల ధర రూ.23,852/-ఉండగా. సంవత్సరానికి ఎకరానికి రూ.2,38,520/- ఆదాయం, ఖర్చులు పోను రూ.2,00,000/ వరకు నికర ఆదాయం వస్తుద్దని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి ప్రతాప్ సింగ్ శంకరంపేట(రా) వ్యవసాయ, ఉద్యాన, వ్యవసాయ విస్తరణ అధికారులు,M/s లివ్ పామ్ రిసోర్సెస్ ప్రై.లి కంపెనీ మేనేజర్ మరియు ప్రతినిధులు, మైక్రో ఇరిగేషన్ ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.



# రాయసముద్రం చెరువు అభివృద్ధి పనులు వెంటనే ప్రారంభించాలి..

- హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను కలిసి వినతిపత్రం అందజేసిన బూరుగడ్డ పుష్పనగేష్..

**రామచంద్రపురం, జూలై 18 (సిరి న్యూస్):**

రామచంద్రపురం డివిజన్ పరిధిలోని 127 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న రాయసముద్రం చెరువు అభివృద్ధి పనులను ఆలస్యం చేయకుండా తక్షణమే ప్రారంభించాలని రామచంద్రపురం తాజా మాజీ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ కోరారు. ఈ మేరకు శనివారం హైదరాబాద్ బుద్ధభవన్‌లోని హైడ్రా కార్యాలయంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా పుష్పనగేష్ మాట్లాడుతూ, ఓల్డ్ రామచంద్రపురం—రామచంద్రారెడ్డి నగర్ కాలనీల మధ్య ఉన్న రాయసముద్రం చెరువు అభివృద్ధికి గతంలో ప్రభుత్వం నిధులు మంజూరు చేసినప్పటికీ, పలు అనివార్య కారణాలతో ఇప్పటి వరకు పనులు ప్రారంభం కాలేదని వివరించారు. చెరువు అభివృద్ధి కోసం హైడ్రా, జీహెచ్ఎంసీ సమన్వయంతో పనులు చేపట్టాలని ప్రభుత్వం ప్రత్యేక ఉత్తర్వులు (జి.ఓ.) జారీ చేసి చాలా కాలం గడిచినా క్షేత్రస్థాయిలో పురోగతి కనిపించడం లేదని పేర్కొన్నారు.రాయసముద్రం చెరువు అభివృద్ధి విషయంలో భెల్ యాజమాన్యం నుంచి ఎదురవుతున్న సమస్యల కారణంగా పనులు ముందుకు సాగడం లేదని తన వినతిపత్రంలో వివరించినట్లు తెలిపారు. చెరువు అభివృద్ధి పనులకు సంబంధించి డీటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డీపీఆర్)ను తక్షణమే సిద్ధం చేసి, పనులు ప్రారంభించేలా సంబంధిత శాఖలకు ఆదేశాలు జారీ చేయాలని కమిషనర్‌ను కోరారు.రాయసముద్రం చెరువు అభివృద్ధి పూర్తయితే పర్యావరణ పరిరక్షణ, భూగర్భ జలాల సంరక్షణకు దోహదపడటంతో పాటు రెండు డివిజన్ల ప్రజలకు ఆహ్లాదకరమైన విహార కేంద్రంగా మారుతుందని పుష్పనగేష్ పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న రాయసముద్రం చెరువు అభివృద్ధి ప్రజల చిరకాల ఆకాంక్ష అని, ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుని పనులను త్వరితగతిన ప్రారంభించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



# తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపునకు గ్రామస్థాయిలో కసరత్తు

- గుమ్మడిదలలో తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక సమావేశం

**గుమ్మడిదల, జూలై 18 (సిరి న్యూస్):**




తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను పారదర్శకంగా, గ్రామస్థాయి నుంచి చేపట్టే దిశగా గుమ్మడిదల మండల తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యమ నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమకారులను అధికారికంగా గుర్తించే ప్రక్రియలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం కేశవరావు ఆధ్వర్యంలో కమిటీని ఏర్పాటు చేసిందని తెలిపారు. ఇటీవల ఉమ్మడి మెదక్ జిల్లా ఉద్యమ నాయకులతో తెలంగాణ అమరవీరుల స్మారక భవనంలో సమావేశం నిర్వహించి, గుర్తింపు విధానంపై విస్తృతంగా చర్చించినట్లు వెల్లడించారు. గ్రామస్థాయిలో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నిజాయితీగా పోరాడిన ఉద్యమ నాయకులు, ఉద్యమకారులను గుర్తించి వారి వివరాలను సేకరించి సంబంధిత కమిటీకి అందజేయనున్నట్లు తెలిపారు. ఈ ప్రక్రియలో మండల ఐక్యవేదిక ప్రతి గ్రామాన్ని సందర్శించి అర్హులైన ఉద్యమకారుల జాబితాను సిద్ధం చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రతి గ్రామంలోని ఉద్యమకారులు సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మంద భాస్కర్ రెడ్డి, కళాకారులు ఎల్లన్న, కొత్తపల్లి మల్లేష్ గౌడ్, అన్నారం దర్గా శ్రీనివాస్, వీరన్నగూడెం గరీబ్ భాయ్, షేక్ రఫీక్, నల్లవెల్లికి చెందిన విజయరామకృష్ణ, దోమడుగు రామకృష్ణ గౌడ్, కాలేశ్వర్, బొంతపల్లి యాదగిరి, ప్రసాద్, అనంతారం ప్రభాకర్‌తో పాటు పలువురు తెలంగాణ ఉద్యమ నాయకులు, ఉద్యమకారులు, కళాకారులు పాల్గొన్నారు.

# సమగ్ర ప్రణాళికలతో గ్రామాభివృద్ధి సమావేశానికి అధికారుల గై హాజరు పై సర్పంచుల మండిపాటు





- అధికారులు రాకపోతే ఎవరితో అభివృద్ధి గురించి మాట్లాడాలి అని అసహనం వ్యక్తం చేసిన లింగాపూర్ గ్రామ సర్పంచ్ భూపాల్ రెడ్డి

**వెల్దుర్తి, జులై 18, (సిరి న్యూస్ ):**

గ్రామాల సమగ్రాభివృద్ధిని వేగవంతం చేయడమే లక్ష్యంగా తెలంగాణ గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక అమలుపై వెల్దుర్తి ఎంపీడీవో కార్యాలయంలో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో విగ్నేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు హాజరయ్యారు.సమావేశంలో ఎంపీడీవో విగ్నేష్ మాట్లాడుతూ గ్రామాల అవసరాలను గుర్తించి, ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటూ అభివృద్ధి ప్రణాళికలను రూపొందించాలని సూచించారు. తాగునీటి సౌకర్యం, పారిశుద్ధ్యం, అంతర్గత రహదారులు, విద్య, వైద్య సేవలు, మౌలిక వసతుల కల్పన వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా గ్రామ పంచాయతీలు సమగ్ర ప్రణాళికలను రూపొందించి, వాటిని సమర్థవంతంగా అమలు చేయాల్సిన బాధ్యత స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులపై ఉందని పేర్కొన్నారు. సమావేశం జరుగుతుండగానే వెల్దుర్తి మండలం ఉప్పు లింగాపూర్, గ్రామ సర్పంచ్ భూపాల్ రెడ్డి అధికారుల గై హాజరు పై మండిపడ్డారు. సమగ్ర అభివృద్ధి పేరుతో చేస్తున్న ఈ సమావేశానికి అధికారులు రాకపోతే అభివృద్ధి కార్యక్రమాల గురించి ఎవరితో మాట్లాడాలని ఎంపీడీవోతో వాదించారు. అనంతరం మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులు కూడా రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు రావడం లేదని అసహనం వ్యక్తం చేశారు. కేంద్రం నుంచి వచ్చిన నిధులు కూడా గ్రామ పంచాయతీల కరెంట్ బిల్లు మెయింటినెన్స్ కి సరిపోతున్నాయని వారు అసహనం వ్యక్తం చేశారు. గ్రామాల అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యాన్ని మరింత పెంపొందిస్తూ పారదర్శకంగా కార్యాచరణ చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# తెల్లాపూర్‌లో ఘనంగా జగన్నాథ రథయాత్ర మహోత్సవం..

**భక్తుల సందడితో పండుగ వాతావరణం..**

**తెల్లాపూర్ ప్రధాన వీధుల్లో వైభవంగా రథయాత్ర**



**రామచంద్రపురం, జూలై 18 (సిరి న్యూస్):**

తెల్లాపూర్ డివిజన్‌లో తెల్లాపూర్ నైబర్‌హుడ్ అసోసియేషన్ (TeNA) అధ్యక్షుడు ఈశ్వరిగారి రమణ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం జగన్నాథ రథయాత్ర మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని జగన్నాథ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో రథయాత్రలో పాల్గొన్నారు.తెల్లాపూర్ ప్రధాన వీధుల గుండా సాగిన రథయాత్ర భక్తి పారవశ్యాన్ని నింపింది. భజనలు, కోలాటాలు, హరినామ సంకీర్తనలతో శోభాయాత్ర కొనసాగగా, ప్రాంతమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. మహిళలు, యువత, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.అలాగే మై హోమ్ అంకురలో ప్రవీణ్ కోవిద్ ఆధ్వర్యంలో పూరి జగన్నాథ రథయాత్రను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పీఏసీఎస్ చైర్మన్ మల్లేపల్లి బుచ్చిరెడ్డి, అంకుర అధ్యక్షుడు నగేష్, మాజీ అధ్యక్షుడు శ్రీధర్, రవి కోరుకొండ, రాజేందర్ రెడ్డి, మందాడ అరుణ్, వారి ప్రభాకర్, నరసింహారావు, ప్రేమ్ సాగర్, విజయ, శైలతో పాటు పలువురు ప్రముఖులు హాజరై జగన్నాథ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యక్రమం విజయవంతం కావడానికి తెల్లాపూర్ నైబర్‌హుడ్ అసోసియేషన్ ప్రతినిధులు, సభ్యులు విస్తృత ఏర్పాట్లు చేశారు. భక్తుల సందడితో తెల్లాపూర్ ప్రాంతమంతా ఆధ్యాత్మిక, పండుగ వాతావరణం నెలకొంది. జగన్నాథ స్వామివారి నామస్మరణతో మారుమోగిన రథయాత్ర భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.

# నీట్ లీక్..కేంద్రానికి సెగ..

**నీట్ లీక్ పై కేంద్రంపై విద్యార్థి సంఘాల ఆగ్రహం..**

**ధర్మేంద్ర ప్రధాన్ బర్తరఫ్ చేయాలని డిమాండ్..**

**జాతీయ పరీక్షల నిర్వహణ సంస్థ ప్రక్షాళన కోరుతూ నిరసన..**

**విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడొద్దని హెచ్చరిక..**



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి జులై 18 (సిరి న్యూస్)**

నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను వెంటనే పదవి నుంచి తొలగించాలని తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక, బీసీ విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు బెల్లంపల్లి మండల కేంద్రంలో శనివారం పాత్రికేయుల సమావేశం నిర్వహించి కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించాయి.ఈ సందర్భంగా తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక నాయకుడు చిప్పకుర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా 22 లక్షల మంది విద్యార్థులు కష్టపడి రాసిన నీట్ పరీక్ష ప్రశ్నాపత్రాలు లీక్ కావడం కేంద్ర విద్యాశాఖ వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. పరీక్షల రద్దుతో పలువురు విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురై ఆత్మహత్యలకు పాల్పడిన ఘటనలు చోటుచేసుకున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు. గత 13 ఏళ్లలో కేంద్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పలు పోటీ పరీక్షల ప్రశ్నాపత్రాలు వరుసగా లీక్ కావడం వల్ల విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడిందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించి విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను పదవి నుంచి తొలగించడంతో పాటు జాతీయ పరీక్షల నిర్వహణ సంస్థను పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేశారు.ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ఆమరణ నిరాహార దీక్ష కొనసాగిస్తున్న సోనం వాంగ్చుక్‌తో ప్రభుత్వం వెంటనే చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాలని కోరారు.ఈ సమావేశంలో విద్యార్థి సంఘాల నాయకులు పూరేళ్ల నితీష్, అంజన్న, గోపాల్, కిరణ్ పాల్గొన్నారు.

# గోమారం గ్రామంలో "ది విలేజ్ కిచెన్ మల్టీ రెస్టారెంట్" ప్రారంభం



**శివంపేట్ జులై 18 ( సిరి న్యూస్)**

నర్సాపూర్ నియోజకవర్గం శివంపేట్ మండలం గోమారం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన "ది విలేజ్ కిచెన్ మల్టీ రెస్టారెంట్" ను ★మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా సుహాసిని రెడ్డి, ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ,గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి వ్యాపార సంస్థల ఏర్పాటు యువతకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పిస్తుందని అన్నారు. స్థానికంగా నాణ్యమైన ఆహారాన్ని అందిస్తూ ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ఇది దోహదపడుతుందని ఆకాంక్షించారు.రెస్టారెంట్ యజమానులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ,మరింత విజయాలు సాధించాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు స్థానిక ప్రజాప్రతినిధులు,గ్రామ పెద్దలు,యువకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పార్టీ కార్యకర్తలను పట్టించుకోని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వైఖరి!

- బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్కు వచ్చిన వారికి ప్రాధాన్యం ఇస్తున్న ఆవుల రాజిరెడ్డి!!
- మండల అధ్యక్షుడికి తెలియకుండానే పలు కార్యక్రమాలకు హాజరు!!"
- గాంధీభవన్ లో ఫిర్యాదు చేసిన మండల అధ్యక్షులు,కార్యకర్తలు



**శివంపేట జులై 18 ( సిరి న్యూస్ )**

శివంపేట మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఎక్కడ చూసినా గౌరవం దక్కడం లేదు అని పాత కాంగ్రెస్ నాయకులకు అవమానమె ఎదురవుతున్నాయని కాంగ్రెస్ నాయకులు గ్రామాలకు వచ్చిన కనీసం కార్యకర్తలకుసమాచారం అందడం లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. పాత కాంగ్రెస్ నాయకులను లెక్కచేయకుండా కొత్తగా వచ్చిన బిఆర్ఎస్ నాయకులకు ఎక్కువ ప్రాధాన్యత ప్రోత్సహిస్తున్నారని, డబ్బు ఉన్న లీడర్లతోనే రాజకీయం చేస్తామనే ఉద్దేశం, సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు. నర్సాపూర్ నియోజకవర్గం ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి పై గాంధీభవన్ లోని పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు ఫిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలో కొడకంచి సుదర్శన్ గౌడ్, చెంది నారాయణ గౌడ్, బాసంపల్లి శ్రీనివాస్ గౌడ్, మన్నె నర్సింలు, దొంతివెంకట్ రెడ్డి, కొడకంచి శ్రీనివాస్ గౌడ్, రవీందర్ యాదవ్, మైసయ్య, అల్లిపూర్ శ్రీనివాస్, కందికొండ అశోక్, వెంకటేష్,కృష్ణ, చారి,నాగ భూషణం, అంజిరెడ్డి, హనుమంత్ రెడ్డి, మహేష్, తిరుపతి రాథోడ్, రాజు నాయక్, ప్రభాకర్ చారి, రాములు, కృష్ణ, పాండ్యా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పాలన అధికారుల హత్నూర మండల కమిటీ ఏర్పాటు..

### తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత..





**హత్నూర, జులై 18,(సిరి న్యూస్)**

సంగారెడ్డి జిల్లా హత్నూర మండల గ్రామ పాలన అధికారుల (జీపీఓల) నూతన మండల కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలోని గ్రామ పాలన అధికారులు సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా తీర్మానించి ఆమోదించారు.నూతన కమిటీలో అధ్యక్షుడిగా ఎం. పాండరీ, ఉపాధ్యక్షుడిగా ఎ. రాములు, ప్రధాన కార్యదర్శిగా బి. వినోద్ కుమార్, కోశాధికారిగా ఎం. సత్యనారాయణ, సలహాదారుగా కె. మహంకాళి ఎన్నికయ్యారు.అదేవిధంగా కార్యవర్గ సభ్యులుగా ఎన్. రమేష్, బి. సంపత్ కుమార్, పి. రాజు, సాయి కుమార్ గౌడ్, ఈశ్వరమ్మ, ఎం. సత్యనారాయణ ఎన్నికయ్యారు.నూతన కమిటీ ఏర్పాటుకు సంబంధించిన వివరాలను తెలియజేస్తూ హత్నూర తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. గ్రామ పాలన అధికారుల సమస్యల పరిష్కారం, సంక్షేమం , పరిపాలనలో సమన్వయంతో పనిచేస్తామని నూతన కమిటీ సభ్యులు ఈ సందర్భంగా తెలిపారు.

# రాజీయే రాజ మార్గం

- లోక్ అదాలత్ ద్వారా రాజీ
- రాజీ కుదుర్చుకోవడం ఉత్తమం
- కోపాలు, కక్షలతో జీవితాలు నాశనం
- న్యాయమూర్తి.. ఎం.హేమలత
- జూనియర్ సివిల్ జడ్జ్ కం చైర్మన్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్

**నర్సాపూర్ జూలై 18 ( సిరి న్యూస్)**

జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ, మెదక్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు,మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ ఆధ్వర్యంలో శనివారం స్పెషల్ లోక్ అదాలత్ ను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో న్యాయమూర్తి ఎం.హేమలత, జూనియర్ సివిల్ జడ్జ్ కం చైర్మన్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ పాల్గొన్నారు వారు మాట్లాడుతూ..చెక్ బోన్స్ కేసులలో ఇరువురు తగాదాలు పడి కోర్టులలో ఎన్ ఐ ఆక్ట్ ద్వారా కేసులు నమోదు వీరు ఇరువురి మధ్య శత్రుత్వంతో కోప తాపాలు పెంచుకొని స్నేహభావాన్ని దూరం చేసుకుని వారి విలువైన సమయాన్ని వృధా చేసుకుని మనస్థాపం చెందే కంటే, ఇరువర్గాలు పరస్పరం క్షమించుకుని ప్రేమానురాగాలతో ఎన్ ఐ ఆక్ట్ కేసులలో స్పెషల్ లోక్ అదాలత్ ద్వారా రాజీ కుదుర్చుకొని సమస్య పరిష్కరించుకొని సత్వర న్యాయం పొంది కలిసిమెలిసి ఉండాలని అన్నారు. అనంతరం స్పెషల్ లోక్ అదాలత్ ద్వారా స్పెక్టట్ర ఇండియన్ హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ కు సంబంధించినటువంటి 6 కేసులు, ఇతర 05 ఎన్ ఐ యాక్ట్ కేసులు లో




మొత్తం 11కేసులలో రూ:14,08,000/- గల చెక్కులు ఒప్పంద ప్రకారం నగదును బాధితులకు చెల్లించి కేసులను పరిష్కరించబడి బాధిత వ్యక్తులకు న్యాయమూర్తి, ఇరు వర్గాల న్యాయవాదుల సమక్షంలో చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జి.శ్రీనివాస్ గౌడ్, లోక్ అదాలత్ బెంచ్ మెంబర్ శాస్త్రుల మధు శర్మ, లీగల్ సర్వీస్ న్యాయవాది కాట్రోత్ రాజు నాయక్, న్యాయవాదులు కృష్ణస్వామి, ఎం.మన్మోహన్, సిహెచ్. స్వరూప రాణి, ఏ.శ్రీనివాస్, పి.సుధాకర్, అల్మెపేటసాయిరాం, జాట్రోత్ రవి నాయక్, ఎం ఎ.బేగ్, లీగల్ సర్వీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది, కక్షిదారులు పాల్గొనడం జరిగింది.

## యువ సంగ్రామ సభకు గుమ్మడిదల నుంచి భారీగా తరలిన బీఆర్ఎస్ శ్రేణులు






**గుమ్మడిదల, జూలై 18 (సిరి న్యూస్):**

బీఆర్ఎస్ రాష్ట్ర అధిష్ఠానం ఆధ్వర్యంలో సరూర్‌నగర్‌లో నిర్వహించిన యువ సంగ్రామ సభకు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో గుమ్మడిదల మండల, మున్సిపాలిటీ పరిధికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువత భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. శనివారం ఉదయం నుంచే పార్టీ నాయకులు వాహనాల్లో సభా ప్రాంగణానికి బయలుదేరడంతో గుమ్మడిదల ప్రాంతంలో సందడి నెలకొంది. యువతకు భరోసా కల్పిస్తూ పార్టీ బలోపేతమే లక్ష్యంగా రాష్ట్ర నాయకత్వం నిర్వహించిన ఈ సభకు గుమ్మడిదల నుంచి అత్యధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ మాట్లాడుతూ యువతే దేశానికి, రాష్ట్రానికి భవిష్యత్తు అని, వారి ఆకాంక్షలు, ఆశయాలకు అనుగుణంగా బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని అన్నారు. యువతకు ఉపాధి, అభివృద్ధి అవకాశాలు కల్పించడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే ఈ సభ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. పార్టీ అధినేత, రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన పిలుపుకు స్పందించి గుమ్మడిదల మండల, మున్సిపాలిటీ పరిధి నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, యువత హాజరుకావడం పార్టీపై ఉన్న విశ్వాసానికి నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డితో పాటు పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, యువకులు పాల్గొని సరూర్‌నగర్‌లో జరిగిన యువ సంగ్రామ సభకు బయలుదేరారు.

# నామినేటెడ్ పదవులపై బీసీల గళం..

- నామినేటెడ్ పదవుల్లో బీసీలకు 50% వాటా డిమాండ్..
- 50 ఖాళీల్లో 30 పదవులు బీసీలకే ఇవ్వాలి..
- బీసీలకు న్యాయం లేకుంటే రాష్ట్రవ్యాప్త ఆందోళన..
- 56% జనాభా.. పదవుల్లో మాత్రం ప్రాతినిధ్యం ఎక్కడ.?..

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి జులై 18 (సిరి న్యూస్)**

రాష్ట్ర ప్రభుత్వం త్వరలో భర్తీ చేయనున్న నామినేటెడ్ పదవుల్లో బీసీలకు 50 శాతం అవకాశాలు కల్పించాలని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి డిమాండ్ చేసింది. రాష్ట్ర జనాభాలో బీసీలు 56 శాతం ఉన్నప్పటికీ, నామినేటెడ్ పదవుల కేటాయింపులో తగిన ప్రాధాన్యం కల్పించడం లేదని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం మంచిర్యాలలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ, గతంలో జరిగిన నామినేటెడ్ పదవుల నియామకాల్లో బీసీలకు అన్యాయం జరిగిందన్నారు. ఇటీవల ఖాళీ అయిన 50 నామినేటెడ్ పదవుల్లో కనీసం 30 పదవులను బీసీలకు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. నామినేటెడ్ పదవుల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించేలా చట్టం తీసుకురావాలని పలుమార్లు విజ్ఞప్తి చేసినా ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం బీసీలకు న్యాయం చేసి సముచిత



ప్రాతినిధ్యం కల్పించాలని, లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గుమ్మల శ్రీనివాస్, తెలంగాణ బీసీ కులాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు మచర్ల సదానందం, శాఖపురం భీమేశ్, చంద్రగిరి చంద్రమౌళి, అంకం సతీష్, గోనె రాజు, భీమేష్ పాల్గొన్నారు.

# పేద విద్యార్థి కి ఆర్థిక సహాయం

- మాజీ ఎంపీటీసీ జూలకంటి వెంకట్ రెడ్డి కుమారుడు
- జూలకంటి వేణు గోపాల్ రెడ్డి
- మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, జూలై 18 (సిరిన్యూస్):**

తెలంగాణ రాష్ట్ర సాధకులు కెసిఆర్ ప్రధాన అనుచరులు, తెలంగాణ ఉద్యమ నాయకులు, ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధి ప్రధాత మాజీ మంత్రి, హ్యాట్రిక్ ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా చీదేళ్ళ గ్రామానికి చెందిన షేక్ సమీర తండ్రి బాబు (లేట్) తన చిన్న తనంలో తండ్రిని కోల్పోయిన తాను సరస్వతి తల్లిని నమ్ముకుని తన తల్లీ నసీమ కూలీ నాలి పని చేసుకుంటూ కూతురిని సూర్యాపేటలోని శ్రీనిధి కాలేజీ లో ఏం పి సి లో జాయిన్ చేపించారు. ఈ తరుణం లో గతంలో వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాలలో ఫస్ట్ ఇయర్ & సెకండ్ ఇయర్ కలిపి మొత్తం 995/1000 మార్కుల తో స్టేట్ 2వ ర్యాంకు సాధించి అదేవిధంగా సూర్యాపేట జిల్లా మొదటి ర్యాంక్ తో జిల్లా మరియు తాను పుట్టిన గ్రామం చీదేళ్ళ కి పేరు ప్రఖ్యాతలు తెచ్చిపెట్టి తన తల్లి పడ్డ కష్టాన్నికి ప్రతిరూపంగా ఈ యొక్క రిజల్ట్ ని బహుమతిగా అందించినందుకు మాజీ ఎంపీటీసీ జూలకంటి వెంకట్ రెడ్డి కుమారుడు జూలకంటి వేణు గోపాల్ రెడ్డి ఆమె పై చదువుల కొరకు తన వంతుగా ఆర్థిక సహాయాన్ని ఆమె తల్లీ అంద చేశారు. అదేవిధంగా గ్రామాన్ని రాష్ట్ర స్థాయి లో పేరు ప్రఖ్యాతలు తెచ్చి పెట్టినందుకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న మాజీ సర్పంచ్ తెలంగాణ రాష్ట్ర కాకతీయ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ పరెడ్డి సీతారాం రెడ్డి, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మడ్డి అంజి బాబు, మాజీ దేవాలయ కమిటీ చైర్మన్ మోదుగు నర్సిరెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా యువజన నాయకులు జూలకంటి రాజశేఖర్ రెడ్డి, నలబోలు లింగారెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ మాజీ గ్రామశాఖ అధ్యక్షులు సొంటి శ్రీను, గొట్టిపర్తి జానకి రాములు, జాల నాగరాజు యాదవ్ (లడ్డు), లవకుమార్ రెడ్డి పందుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో ఉన్న రెవెన్యూ అధికారిపై దాడి..

- నిందితుడి అరెస్టుకు తహసీల్దార్ డిమాండ్..

**హత్నూర, జూలై 18,(సిరి న్యూస్):**

సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం వడ్డేపల్లి గ్రామంలో ఎన్నికల ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) విధులు నిర్వహిస్తున్న రెవెన్యూ ఇన్స్పెక్టర్, బీఎల్ఓ సూపర్వైజర్ సంబరపోయిన సత్యనారాయణపై జరిగిన దాడిని తహసీల్దార్ ఫర్హీన్ షేక్ తీవ్రంగా ఖండించారు.శనివారం తహసీల్దార్ మాట్లాడుతూ, ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ఎన్యుమరేషన్ ఫారాలు నింపుతున్న సమయంలో సాయంత్రం 6 గంటల ప్రాంతంలో ముక్కగళ్ల సత్యనారాయణ అనే వ్యక్తి అకారణంగా అధికారిని బెదిరించి, దుర్భాషలాడడమే కాకుండా భౌతికంగా దాడి చేశాడని తెలిపారు. ఈ దాడిలో అధికారికి తల, మెడ భాగాల్లో తీవ్ర గాయాలయ్యాయని, ఆసుపత్రిలో చికిత్స పొందగా వైద్యుల నివేదిక ప్రకారం రక్తం గడ్డకట్టినట్లు (బ్లడ్ క్లాట్) నిర్ధారణ అయ్యిందని



వెల్లడించారు.ఈ ఘటనపై వెంటనే హత్నూర పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు తెలిపారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ అధికారిపై దాడి చేయడం అత్యంత తీవ్రమైన నేరమని పేర్కొంటూ, సంబంధిత ఎన్నికల చట్టాలు, భారత న్యాయ సంహిత (బీఎన్ఎస్)లోని వర్తించే సెక్షన్ల కింద నిందితుడిపై కేసు నమోదు చేసి, తక్షణమే అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించాలని డిమాండ్ చేశారు.రెవెన్యూ సిబ్బంది రాత్రింబవళ్లు ఎన్నికల విధులు నిర్వహిస్తూ ప్రజలకు సేవలందిస్తున్నారని, అలాంటి అధికారులపై దాడులు జరగడం అత్యంత



దురదృష్టకరమని అన్నారు. ఇటువంటి ఘటనలు ప్రభుత్వ ఉద్యోగుల మనోధైర్యాన్ని దెబ్బతీస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ ఘటనపై జిల్లా కలెక్టర్, ఎస్పీ, డీఎస్పీ, ఆర్డీవో, ఎస్‌హెచ్ఓలకు లిఖితపూర్వకంగా సమాచారం అందించినట్లు తహసీల్దార్ తెలిపారు.ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రభుత్వ అధికారులు ప్రజలకు సేవలందించేందుకే గ్రామాలకు వస్తారని, వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. విధి నిర్వహణలో ఉన్న అధికారులను బెదిరించడం, దూషించడం, దాడి చేయడం వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, ఇలాంటి ఘటనలపై కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ ఫర్హీన్ షేక్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది నాయబ్ తహసిల్దార్, ఆర్ ఐ , జి పి ఓ లు ఉన్నారు.

# ఘనంగా మాజీ మంత్రి ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు





- మాజీ మంత్రి ఎమ్మెల్యే పి ఏ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో
- పెన్ పహాడ్ మండలం కేంద్రం లో కేక్ కట్టింగ్ మరియు మూసి నది పైన కట్టిన చెక్ డ్యామ్ ల దగ్గర రైతులు కేక్ కట్టింగ్, బ్లడ్ డొనేషన్

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, జూలై 18 (సిరిన్యూస్):**

తెలంగాణ రాష్ట్ర సాధకులు కెసిఆర్ ప్రధాన అనుచరులు, తెలంగాణ ఉద్యమ నాయకులు, ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధి ప్రధాత మాజీ మంత్రి హ్యాట్రిక్ ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా మండల కేంద్రం లో నిర్వహించడం జరిగింది. గత ప్రభుత్వ హయాంలో రైతులకు ఉపయోగ పడే మూసి నది పైన కట్టిన చెక్ డ్యామ్ ల వల రైతుల పంటలకు సాగునీరు ఎంతో ఉపయోగ పడటం వలన రైతులు చెక్ డ్యామ్ ల దగ్గర కేక్ లు కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో అంగరంగ వైభవంగా యావత్ తెలంగాణ ప్రజల సమక్షంలో వేడుకలు జరుపుకోవాలని మనసారా కోరుకున్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలు అభిమానులు బ్లడ్ డొనేషన్ చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎమ్మెల్యేపి ఏ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రక్తదానం బ్లడ్ డొనేషన్ అనేది మరొకరి ప్రాణాన్ని కాపాడే అత్యంత పవిత్రమైన స్వచ్ఛంద ప్రక్రియ. మీరు దానం చేసే ఒక యూనిట్ రక్తం ముగ్గురు వ్యక్తుల ప్రాణాలను రక్షించగలదు ఆయన అన్నారు.

# యంగ్ ఇండియా స్కూల్ కోసం ఏకమైన కొండపాక అఖిలపక్షం

- ప్రజల అండతో ముందుకు కదిలిన దండు
- యంగ్ ఇండియా స్కూల్ సాధనే అఖిలపక్షం లక్ష్యం



**కొండపాక, జూలై 18, (సిరిన్యూస్):**

కొండపాక మండలంలో యంగ్ ఇండియా స్కూల్ ఏర్పాటు కోసం మొదలైన ప్రజా ఉద్యమం రోజు రోజుకూ ఉధృతం అవుతోంది. కొండపాకకు కేటాయించిన యంగ్ ఇండియా స్కూల్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతర ప్రాంతానికి తరలించడానికి అనుమతించబోమని అఖిలపక్ష నాయకులు ఏకకంఠంతో స్పష్టం చేశారు. యంగ్ ఇండియా స్కూల్ ఏర్పాటు కోసం కొండపాక అఖిలపక్షం ఏకమైంది. యంగ్ ఇండియా స్కూల్ సాధనే లక్ష్యంగా ప్రజల అండతో అఖిలపక్షం దండుగా కదిలి ముందుకు సాగుతోంది. కొండపాక మండలం వెల్కట్ట క్రాస్ రోడ్డులోని అనంతుల నరేందర్ కార్యాలయంలో అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిలపక్షం నాయకులు మాట్లాడుతూ "యంగ్ ఇండియా స్కూల్ కొండపాక ప్రజల హక్కు. ఈ హక్కును కాపాడుకోవడం కోసం అవసరమైతే ఎంతటి ఉద్యమానికైనా సిద్ధమే. ప్రజల మనోభావాలను విస్మరించి స్కూల్‌ను తరలించే ప్రయత్నం చేస్తే తీవ్ర ప్రజా ఆందోళన తప్పదు" అని హెచ్చరించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి, కొండపాక మండలంలోనే యంగ్ ఇండియా స్కూల్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు అధికా రికంగా ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. ప్రజల ఆకాంక్షలను విస్మరిస్తే ఉద్యమాన్ని ప్రజాస్వామ్యబద్ధంగా మండల స్థాయి నుంచి జిల్లా, రాష్ట్ర స్థాయికి విస్తరించి మరింత ఉధృతంగా కొనసాగిస్తామని స్పష్టం చేశారు. యంగ్ ఇండియా స్కూల్ సాధనలో రాజకీయాలకు అతీతంగా అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, యువత, రైతులు, మహిళలు, కుల సంఘాలు, సామాజిక సంస్థలు, మండల ప్రజలంతా ఒక్కతాటిపై నిలవాలని అఖిలపక్ష నాయకులు విజ్ఞప్తి చేశారు. "కొండపాక హక్కు.. యంగ్ ఇండియా స్కూల్ మా లక్ష్యం.." అనే నినాదంతో ఉద్యమాన్ని విజయవంతం చేయాలని వారు ప్రజలకు పిలుపునిచ్చారు.

# శ్రీ అనంతరెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు చేయూత

**మిరుదొడ్డి, జూలై 18, (సిరిన్యూస్):**

ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు నాణ్యమైన విద్యాబోధన అందించేందుకు కృషి చేస్తున్న శ్రీ అనంతరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ అధినేత మాధవరెడ్డి సేవలు అభినందనీయమని మాజీ సర్పంచ్ గుర్రప్పగారి రాజిరెడ్డి, ట్రస్ట్ డైరెక్టర్ పోల్ రెడ్డి దిలీప్ రెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం అల్వాల గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు శనివారం గుర్రప్పగారి మాధవ రెడ్డి సహకారంతో స్పోర్ట్స్ డ్రెస్, షూస్, నోట్ బుక్స్, స్కూల్ బ్యాగ్స్, ఐడికార్డ్స్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా మాధవరెడ్డి ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులను ప్రోత్సహించేందుకు ప్రైవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో వసతులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధనతో పాటు పౌష్టికాహారం అందించేలా కృషి చేయడం పట్ల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తన వంతు సహకారం అందిస్తూ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయడం ఆదర్శప్రాయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గం సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.



# సరస్వతి గ్లోబల్ స్కూల్‌లో మెహందీ ఫెస్టివల్ వేడుకలు

**దుబ్బాక, జూలై 18, (సిరిన్యూస్):**

ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని దుబ్బాకలోని శ్రీ సరస్వతి గ్లోబల్ స్కూల్‌లో "మెహందీ ఫెస్టివల్" ను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో కలిసి పాఠశాల ప్రిన్సిపల్ వెంకట్ రెడ్డి పాల్గొని వేడుకలను ప్రారంభించారు. ఉపాధ్యాయులు స్వయంగా గోరింటాకును సేకరించి విద్యార్థుల సమక్షంలో సహజసిద్ధమైన మెహందీని తయారు చేసి విద్యార్థుల చేతులకి గోరింటాకు పెట్టారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, ఆషాడంలో గోరింటాకు పెట్టుకోవడం మన సంస్కృతి సాంప్రదాయంలో భాగమని తెలిపారు. వాతావరణంలో జరిగిన మార్పులకు అనుగుణంగా గోరింటాకు శరీరానికి చల్లదనాన్ని ఇస్తుందని, చర్మ సంబంధిత సమస్యలను నివారిస్తుందని వివరించారు. ప్రతి సంవత్సరం ప్రతి పండుగను విద్యార్థులకు తెలియ జేయడానికి ముందుంటామని, పండుగన విశిష్టతను తెలియజేయడంతో పాటు సాంప్రదాయాలను వారికి అలవాటు చేసే బాధ్యత తమదేనని అన్నారు. మెహందీ ఫెస్టివల్ కారణంగా పాఠశాల మొత్తం పండుగ వాతావరణం నెలకొంది.

# ఓ ఆర్ ఆర్ పై ఘోర ప్రమాదం!

## డివైడర్ దాటి ఎదుటి కారును ఢీకొట్టిన స్కార్పియో! ఇద్దరు స్పాట్ డెడ్!





**అమీన్పూర్ జులై 18 సిరి న్యూస్**

అమీన్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం సుల్తాన్పూర్ ఎగ్జిట్ నెంబర్ 4,వద్ద ఘోర ప్రమాదం చోటుచేసుకుంది.పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ప్రమాదానికి కారణం అతివేగంగా వచ్చిన స్కార్పియో కారు అదుపుతప్పి రోడ్డు డివైడర్ను బలంగా ఢీకొట్టింది. బీభత్సం డివైడర్ను ఢీ కొట్టిన వేగంలో స్కార్పియో అవతలి వైపు ఎదురుగా వస్తున్న మరో ఇవి కార్ పైకి దూసుకెళ్లి బలంగా ఢీకొట్టింది. ప్రాణ నష్టం ఈ ఘోర ప్రమాదంలో స్కార్పియో కారులో ఒకరు మరణించగా, అలాగే ఎదురుగా వస్తున్న కారులోని మరొకరు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. తీవ్ర గాయాలు ప్రమాదంలో మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు క్షతగాత్రులను అంబులెన్స్ ద్వారా అత్యవసర చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు. పోలీసుల దర్యాప్తు సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# సంజయ్ గాంధీ నగర్ ప్రాంత ప్రజలకు శుభవార్త

**కుత్బుల్లాపూర్ ప్రతినిధి, జులై 18, (సిరిన్యూస్):**

షాపూర్ నగర్ సంజయ్ గాంధీ నగర్ ప్రాంతంలో గత కొంతకాలంగా రోడ్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుండే కూన శ్రీశైలం గౌడ్ వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి రోడ్ల నిర్మాణ పనులను శనివారం మంజూరు చేయించారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్న కూన శ్రీశైలం గౌడ్ కి సంజయ్ గాంధీ నగర్ ప్రజల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకునే నాయకుడు – కూన శ్రీశైలం గౌడ్ ని కూన రాఘవేందర్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో బస్తీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువత హక్కుల కోసం యువ సంగ్రామ సదస్సుకు కదిలిన కుత్బుల్లాపూర్ బిఆర్ఎస్ శ్రేణులు

**కుత్బుల్లాపూర్ ప్రతినిధి, జులై 18, (సిరిన్యూస్):**

నిరుద్యోగ యువత సమస్యల పరిష్కారం, వారి హక్కుల సాధన లక్ష్యంగా బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కే. టి. రామారావు ఆధ్వర్యంలో శనివారం సరూర్‌నగర్ స్టేడియంలో నిర్వహిస్తున్న "యువ సంగ్రామ సదస్సు" కు హాజరయ్యేందుకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుంచి బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా యువజన అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు మరియు బీఆర్ఎస్ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద నాయకత్వంలో శంభిపూర్‌లోని ఎమ్మెల్సీ కార్యాలయం నుంచి పార్టీ శ్రేణులు ఉత్సాహంగా బయలుదేరారు. నిరుద్యోగ యువతకు అండగా నిలుస్తూ, వారి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ యువ సంగ్రామ సదస్సులో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొనడం విశేషం.

# ఓటరు సవరణ ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశం

**కుత్బుల్లాపూర్ ప్రతినిధి, జూలై 18, (సిరిన్యూస్):**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో జరుగుతున్న ఓటరు సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై శనివారం డివిజన్ అధ్యక్షులు, జిల్లా ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ కో–ఆర్డినేటర్ మిథున్ రెడ్డి, పొన్నాడ సుబ్రహ్మణ్య ప్రసాద్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డితో కలిసి ఓటరు సవరణ ప్రక్రియను వేగవంతం చేయడం, ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవడం, పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్– మల్కాజిగిరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ జిల్లా మాజీ డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు లక్ష్మి , జిల్లా ఫిషరీస్ చైర్మన్ మన్నే రాజు, పార్టీ సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఒత్తిడిని జయించండిలా..!

వ్యక్తిగత జీవితం, ఉద్యోగ జీవితం సమన్వయం చేసుకొనే క్రమంలో చాలా మంది ఒత్తిడికి గురవుతుంటారు. స్ట్రెస్, డిప్రెషన్ అనేవి అనేక ఇతర వ్యాధులకు కూడా కారణం అవుతున్నాయి. తాత్కాలికమైన ఒత్తిడి వల్ల కొన్ని లాభాలున్నప్పటికీ.. దీర్ఘకాలిక ఒత్తిడి వల్ల అనేక ఇబ్బందులు ఎదురవుతాయని చెప్తున్నారు. అసలు ఈ ఒత్తిడిని ఎలా జయించాలి? మానసిక నిపుణులు ఏం చెబుతున్నారు? ఈ కథనంలో తెలుసుకుందాం.



### ధ్యానంతో రిలాక్స్

రోజుకు కొన్ని నిమిషాలపాటు ధ్యానం చేయడం ద్వారా ఒత్తిడిని జయించొచ్చు. ప్రశాంతమైన మ్యూజిక్ వినడంతో మనసు ప్రశాంతంగా ఉంటుంది. పచ్చదనం ఉన్న ప్రాంతంలో వాకింగ్ చేయడం ద్వారా ఒత్తిడిని జయించొచ్చు. నిరంతర వ్యాయామం చేయడం ద్వారా ఒత్తిడి నుంచి ఉపశమనం పొందవచ్చు. వ్యాయామం చేసే సమయంలో ఎండార్ఫిన్ విడుదలవుతుంది. దీన్ని ద్వారా ఒత్తిడి నుంచి బయటపడొచ్చు.

### ముందుగా ఒత్తిడిని గుర్తించండి

ఒత్తిడిని జయించాలంటే ఒత్తిడి ఎందుకు వచ్చిందో తెలుసుకోవడం మొదటి అడుగు. ముందు ఒత్తిడి కలిగించే వ్యక్తులు, పరిస్థితులను అధ్యయనం చేయాలి. అటువంటి పరిస్థితులు ఎదురు కాకుండా చూసుకోవాలి. మీకు ఒత్తిడి కలిగించే వ్యక్తులకు దూరంగా ఉండాలి.

### ఆరోగ్యకరమైన ఆహారం కూడా..

ఒత్తిడిని జయించాలంటే పండ్లు, కూరగాయలు, మాంసాహారాలు, తృణ ధాన్యాలు తీసుకోవాలి. అధిక కాఫీ, మద్యపానాలు, చక్కెర ఎక్కువగా ఉండే పదార్థాలు సైతం ఒత్తిడిని పెంచుతాయి. కాబట్టి వాటికి దూరంగా ఉండటం బెటర్. ఇక ఇష్టమైన వ్యక్తులతో మాట్లాడటం.. పుస్తకాలు చదవడం ద్వారా కూడా ఒత్తిడిని జయించొచ్చని నిపుణులు సూచిస్తున్నారు.









# లెమన్ ఆయిల్‌తో ఒత్తుగా జుట్టు

జుట్టుగా ఒత్తుగా ఉండాలన్నది అందరి కల. కానీ ప్రస్తుత జీవనశైలి, పని ఒత్తిడి తదితర కారణాలతో జుట్టు రాలుతూనే ఉంది తప్ప.. ఒత్తుగా ఉండటం లేదు. చాలా చిన్నవయసులోనే బట్ట తల కూడా వచ్చేస్తోంది. ఇక స్త్రీలకు పొడవైన జుట్టు.. అందమైన కురులు చక్కటి అందాన్ని ఇస్తాయి. కానీ ఇప్పుడు పొడగాటి, ఒత్తైన జుట్టు ఎక్కడా కనిపించడం లేదు. ఇక జుట్టును ఒత్తుగా ఉంచుకోవడానికి రకరకాల ఆయిల్స్, క్రీములు, షాంపూలు మార్చేస్తుంటారు. కానీ ఎన్ని ట్రై చేసినా జుట్టు మాత్రం పెరగడం లేదన్నదని యువత భావన. అయితే ఇప్పుడు బ్యూటిషియన్స్ లెమన్ ఆయిల్ తో జుట్టును ఒత్తుగా పెంచుకోవచ్చని ఓ సరికొత్త సలహా ఇస్తున్నారు. అసలు ఈ లెమన్ అయిల్ ఎలా వాడాలో ఈ కథనంలో తెలుసుకుందాం.. లెమన్ ఆయిల్ తో మీ తల మీద ఉన్న చుండ్రు, ఇతర వ్యర్థాలను తొలగించుకోవచ్చు. ఇక డ్యాండ్రఫ్, పొడి జుట్టును తగ్గించడంతోనూ ఈ ఆయిల్ సహాయపడుతుంది. లెమన్ ఆయిల్ తలలో రక్త రక్తప్రవాహాన్ని పెంచుతుందని వైద్యనిపుణులు చెబుతున్నారు. తద్వారా జుట్టు మూలాలకు అవసరమైన పోషకాలు, ఆక్సిజన్ అందుతుందట. లెమన్ ఆయిల్ లో విటమిన్ సీ, యాంటీఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. వీటితో జుట్టు శక్తి మరింత ఇనుమడిస్తుంది.

### మసాజ్ ఎలా చేసుకోవాలి?

లెమన్ ఆయిల్‌ను కొద్దిగా నెయ్యిలో కలపుకోవాలి. ఈ మిశ్రమాన్ని తల మీద 5 నుంచి 10 నిమిషాల పాటు మసాజ్ చేయాలి. 30 నిమిషాల అలాగే వదిలేసి రసాయనాలు లేని షాంపూతో తల స్నానం చేయాలి. ఇలా నిత్యం వాడటం వల్ల జుత్తు నిగనిగలాడుతుందని నిపుణులు చెబుతున్నారు. లెమన్ ఆయిల్ ను నేరుగా అప్లై చేయొద్దని.. మిశ్రమంగానే వాడాలని నిపుణులు సూచిస్తున్నారు.



# వర్షా కాలంలో ఈ కూరగాయలు బెస్ట్



వర్షా కాలంలో కొన్ని కూరగాయలు ఆరోగ్యానికి మేలు చేస్తాయని నిపుణులు సూచిస్తున్నారు. సహజంగా వర్షా కాలంలో సీజనల్ వ్యాధులు తరుముకొస్తుంటాయి. చిన్నపిల్లలు ఎంతో జాగ్రత్తగా ఉండాల్సి ఉంటుంది. అయితే వర్షా కాలంలో కొన్ని రకాల కూరగాయాలు తీసుకోవడం వల్ల రోగ నిరోధకశక్తి పెరుగుతుందని నిపుణులు సూచిస్తున్నారు. ఈ కూరగాయలు పుష్కలంగా పోషకాలను అందిస్తుంటాయి. జీర్ణక్రియను మెరుగు పరుస్తాయి. ఈ కూరగాయలు మీరు ఆహారంలో చేర్చుకుంటే వర్షా కాలంలో ఆరోగ్యంగా ఉండడంలో సహాయపడతాయి.



**కాకరకాయ:** రోగనిరోధక శక్తిని పెంచడంలో, కాలేయాన్ని శుభ్రపరచడంలో, రక్తాన్ని శుద్ధి చేయడంలో సహాయపడుతుంది.

**ఆనపకాయ:** ఈ కూరగాయలో ఉన్న నీటి శాతం శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచుతుంది మరియు ఇది తేలికగా జీర్ణమవుతుంది.

**పొట్లకాయ:** ఇది మంచి డైటరీ ఫైబర్ అందిస్తుంది, ఆరోగ్యకరమైన జీర్ణక్రియను ప్రోత్సహిస్తుంది మరియు మలబద్ధకాన్ని నివారించడంలో సహాయపడుతుంది.

**బచ్చలికూర:** అధిక ఐరన్ కంటెంట్ రక్తహీనతను నివారించడంలో సహాయపడుతుంది. దీనిలోని యాంటీఆక్సిడెంట్లు రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేస్తాయి.

**మెంతి ఆకులు:** ఇది యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ మైక్రోబయల్ లక్షణాలను కలిగి ఉంటుంది. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో మరియు ఇన్ఫెక్షన్లతో పోరాడటంలో సహాయపడుతుంది.

**మునగకాయలు:** రోగనిరోధక శక్తిని పెంపొందించడానికి మరియు శ్వాసకోశ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

**క్యారెట్లు:** బీటా కెరోటిన్, విటమిన్ ఏ మరియు యాంటీ ఆక్సిడెంట్లతో నిండి ఉంటుంది, ఇవి దృష్టిని మెరుగుపరచడం, రోగనిరోధక శక్తిని పెంచడం, చర్మ ఆరోగ్యాన్ని ఉంచడం వంటి ప్రయోజనాలు అందిస్తాయి.

**బీట్రూట్:** అధిక ఐరన్ కంటెంట్‌తో రక్తహీనతను నివారించడంలో, మరియు శక్తి స్థాయిలను నిర్వహించడంలో సహాయపడుతుంది.

**గుమ్మడికాయ:** విటమిన్ ఏ, సీ, ఈ, ఫైబర్ పుష్కలంగా ఉంటుంది, ఇది రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేస్తుంది మరియు జీర్ణక్రియకు సహాయపడుతుంది.

**బెండకాయ:** విటమిన్లు ఏ, సీ, ఫోలేట్, మరియు ఫైబర్ ఉన్నంత మాత్రాన ఇది మంచి జీర్ణక్రియను ఉంచుతుంది మరియు మలబద్ధకాన్ని నివారిస్తుంది.

ఈ కూరగాయలు మీ వర్షాకాల ఆహారంలో చేర్చుకుంటే, అవి మీ ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి మరియు ఈ సీజన్‌లో ప్రత్యేకమైన రోగనిరోధక ప్రయోజనాలను అందిస్తాయి.

The imprint line should be printed legibly as Printed by Published by BADHE JAYASHREE on behalf of BADHE JAYASHREE, printed at and published at PLOT NO. 104, KAPIL KAUSALYA APARTMENT, SHILPA CERENY COUNTY VENCHER, POTHIREDDYPALLY, editor BADHE JAYASHREE.

# యువ సంగ్రామ సదస్సుకు పటాన్‌చెరు నుంచి గులాబీ జోష్

## జీఎంఆర్ నేతృత్వంలో 1,200 వాహనాలతో హైదరాబాద్‌కు భారీ ర్యాలీ

పటాన్‌చెరు, జూలై 18 (సిరి న్యూస్): హైదరాబాద్‌లో భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన యువ సంగ్రామ సదస్సుకు పటాన్‌చెరు నియోజకవర్గం నుంచి భారీ ఎత్తున పార్టీ శ్రేణులు తరలివెళ్లాయి.



2


www.siridaily.com

RNI TG TEL/ 26/A0381

# సిరి

People's Voice వార్తపత్రిక

ఆదివారం

జూలై-19-2026

సంపుటి (Volume) : 2

సంచిక (Issue) 191

MEDAK, SANGAREDDY, SIDDIPET

పేజీలు : 5





# కలాన్ని శాసిస్తున్న ఖద్దరు!

- పొలిటీషియన్లు చెప్పినట్టే తలూపుతున్న వైనం
- స్వలాభం కోసం విలువలను గంగలో కలుపుతున్న కొందరు సీనియర్లు
- స్వేచ్ఛగా వార్తలు రాస్తే పైనుంచి ఫోన్లు, ఒత్తిళ్లు
- బెదిరింపులకు గురవుతున్నా సీనియర్ల నుంచి భరోసా ఏది?
- ఫోర్త్ ఎస్టేట్‌లోనూ ముదిరిన కుల పిచ్చి..
- కులాలు, మతాల వారీగా చీలిపోతున్న వైనం
- జర్నలిస్టుల సమస్యలపై కొట్లాడే నాథుడే కరువు

రాజకీయ నేతల కనుసన్నల్లో జర్నలిస్టులు

ఐక్యత లేక ఆత్మరక్షణలో ఫోర్త్ ఎస్టేట్

స్వార్థం కోసం వృత్తిని భ్రష్టు పట్టిస్తున్న కొందరు

సమాజంలో అన్యాయాలను ఎండగడుతూ, ప్రజల గొంతుకగా నిలవాల్సిన కలాన్ని ఈరోజు ఖద్దరు బట్టలు శాసిస్తున్నాయి. పాలకుల తప్పులను ప్రశ్నించాల్సిన జర్నలిజం.. నేడు కొందరు రాజకీయ నాయకుల కనుసన్నల్లో నడుస్తుండటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. అసలు జర్నలిస్టులకు రాజకీయ నాయకులతో అవసరానికి మించిన సంబంధాలు ఎందుకు? అనే ప్రశ్నలు ఇప్పుడు మేధావుల నుండి వ్యక్తమవుతున్నాయి. కొందరు విలేకరులు తమ స్వార్థం కోసం, వ్యక్తిగత స్వలాభం కోసం పవిత్రమైన జర్నలిజం వృత్తిని పూర్తిగా భ్రష్టు పట్టిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. రాజకీయ నాయకులు కూర్చోమంటే కూర్చోవడం, నిలబడమంటే నిలబడడం చేస్తూ వారి దయా దాక్షిణ్యాలపై బతుకుతుంటే.. వారిని అసలు జర్నలిస్టులు అనాలా? లేక పొలిటికల్ ఏజెంట్లు అనాలా? అని సామాన్య జనం ముక్కున వేలేసుకుంటున్నారు.

- ప్రత్యేక ప్రతినిధి, సిరి న్యూస్

4



# చారిత్రాత్మక ఆనవాళ్లకు సాక్ష్యం మెదక్ ఖిల్లా

- పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలి
- ఆహ్లాదకరమైన వాతావరణంలో కట్టడాలు
- విదేశీ సందర్శకులను ఆకర్షించేలా మార్చాలి
- సినిమా షూటింగ్‌లకు అనువైన ప్రాంతం మెదక్
- టూరిజం హబ్ గా ఏర్పాటుకు అడుగులు
- మా అసోసియేషన్ అధ్యక్షులు, ప్రముఖ సిని నటుడు మంచు విష్ణు

5

# మదనన్నని కన్సిడర్ చేద్దాం?





## కార్పొరేషన్ చైర్మన్ల నియామకంలో అవకాశం కల్పించడంపై కాంగ్రెస్ పెద్దల సమాలోచనలు

- నర్సాపూర్ నేత మదన్ రెడ్డికి హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చేనా?
- ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని భావిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి
- జెడ్పీ చైర్మన్ ఎన్నికలు లేకపోవడంతో కార్పొరేషన్ పదవి ఇవ్వాలనే నిర్ణయం
- నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం
- పెద్దాయనకు మద్దతుగా మైనంపల్లి, నియోజకవర్గ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి, పాటు ముఖ్యనేతలు
- అధిష్ఠానం ఓకే చెప్తే అభిమానులకు పండగే

3

ప్రత్యేక ప్రతినిధి, సిరి న్యూస్: తెలంగాణలో నామినేటెడ్ పదవుల భర్తీ ప్రక్రియ మళ్లీ ఊపందుకున్న తరుణంలో ఉమ్మడి మెదక్ జిల్లా రాజకీయాల్లో ఒక ఆసక్తికరమైన పరిణామం తెరపైకి వచ్చింది. త్వరలో జరగబోయే రెండో దఫా కార్పొరేషన్ చైర్మన్ల నియామక ప్రక్రియకు సంబంధించి కాంగ్రెస్ హైకమాండ్ కీలకమైన నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గానికి చెందిన సీనియర్ నాయకుడు, ప్రజాదరణ కలిగిన నేత, అందరిచేతా 'పెద్దాయన'గా పిలవబడే మదన్ రెడ్డికి ఈ విడతలో ఖచ్చితంగా అవకాశం కల్పించాలని అధిష్ఠానం పెద్దలు సమాలోచనలు చేస్తున్నట్లు తెలుస్తోంది. మదనన్నని ఈసారి కన్సిడర్ చేద్దాం అంటూ పార్టీ అగ్రనాయకత్వం ఒక ఆలోచన చేస్తున్నట్టు గాంధీభవన్ వర్గాల్లో గట్టిగా ప్రచారం సాగుతోంది. ఈ నిర్ణయం వెనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన రాజకీయ భరోసా, వ్యూహాత్మక ఆలోచన ఉన్నట్లు సమాచారం.







# యువ సంగ్రామ సదస్సుకు పటాన్‌చెరు నుంచి గులాబీ జోష్

## జీఎంఆర్ నేతృత్వంలో 1,200 వాహనాలతో హైదరాబాద్‌కు భారీ ర్యాలీ

పటాన్‌చెరు, జూలై 18 (సిరి న్యూస్): హైదరాబాద్‌లో భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన యువ సంగ్రామ సదస్సుకు పటాన్‌చెరు నియోజకవర్గం నుంచి భారీ ఎత్తున పార్టీ శ్రేణులు తరలివెళ్లాయి. పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి నాయకత్వంలో సుమారు 1,200 వాహనాల్లో కార్యకర్తలు, యువత, ప్రజాప్రతినిధులు, పార్టీ అనుబంధ విభాగాల నాయకులు ర్యాలీగా బయలుదేరారు. పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ వద్ద ఎమ్మెల్యే జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం పట్టణ ప్రధాన వీధుల గుండా ఓఆర్ఆర్ వరకు భారీ వాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన యూత్ డిక్లరేషన్‌లోని ఉద్యోగ హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. రెండున్నర సంవత్సరాలు గడిచినా జాబ్ క్యాలెండర్ విడుదల చేయకపోవడం వల్ల నిరుద్యోగ యువత తీవ్ర నిరాశకు గురైందని అన్నారు. ఉద్యోగాల గురించి ప్రశ్నిస్తున్న నిరుద్యోగుల పట్ల ప్రభుత్వ వైఖరి బాధాకరంగా ఉందని విమర్శించిన ఆయన, ప్రజలు అన్ని పరిణామాలను గమనిస్తున్నారని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన తీర్పు ఇస్తారని, 2028లో కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తుందనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పటాన్‌చెరు బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి వెన్నవరం ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ, నిరుద్యోగ యువతకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేసిందని ఆరోపించారు. యువత హక్కుల సాధన కోసం బీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుందని, యువ సంగ్రామ సదస్సు రాష్ట్ర యువతలో కొత్త ఉత్సాహాన్ని నింపిందని అన్నారు. యువత ఆకాంక్షలను నెరవేర్చగల పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని పేర్కొంటూ, ప్రజల ఆశీర్వాదంతో 2028లో కేసీఆర్ నాయకత్వంలో గులాబీ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, యువజన, విద్యార్థి, మహిళ, కార్మిక విభాగాల ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# రోడ్లపై గులాబీ దండు!

- తుమ్మల పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో భారీ కాన్వాయ్!
- దద్దరిల్లిన రహదారులు!
- వందలాది వాహనాలతో సంగ్రామ సదస్సుకు కదిలిన బలగం!
- కేసీఆర్ నాయకత్వం కోసం తెలంగాణ ప్రజల ఎదురుచూపు!
- రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయం!
- అమీన్ పూర్, బీరంగూడ డివిజన్ల కార్పొరేటర్ల స్థానం బీఆర్ఎస్ దే..
- మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి





**అమీన్‌పూర్ జూలై 18 సిరి న్యూస్** అమీన్‌పూర్ జిహెచ్ఎంసి పరిధిలోనుండి హైదరాబాద్ లోని సరూర్నగర్లో నిర్వహించిన ప్రతిష్టాత్మక యువ సంగ్రామం సదస్సుకు పఠాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పిలుపు మేరకు అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు భారీ కాన్వాయ్‌తో తరలి వెళ్లారు. శనివారం ఉదయం నుంచే అమీన్‌పూర్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి నివాసం వద్ద బీఆర్ఎస్ శ్రేణుల కోలాహలం నెలకొంది. జిహెచ్ఎంసి పరిధిలోని అమీన్‌పూర్, బీరంగూడ డివిజన్ల నుంచి పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, యువత పెద్ద ఎత్తున ఆయన నివాసానికి చేరుకున్నారు. అక్కడ నుంచి ప్రారంభమైన భారీ వాహనాల ర్యాలీతో కాన్వాయ్‌ను మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి గులాబీ జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ అంతటా పార్టీ శ్రేణుల నినాదాలతో అమీన్‌పూర్ మార్మోగింది. కార్యక్రమంలో అమీన్‌పూర్, బీరంగూడ డివిజన్ల బీఆర్ఎస్ ముఖ్య నేతలు, వార్డు ప్రతినిధులు, యువజన విభాగం నాయకులు, భారీ సంఖ్యలో గులాబీ శ్రేణులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు బిఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు, టిపిఆర్ అభిమానులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.



# మదనన్నని కన్సిడర్ చేద్దాం?



**కార్పొరేషన్ చైర్మన్ల నియామకంలో అవకాశం కల్పించడంపై కాంగ్రెస్ పెద్దల సమాలోచనలు**

- నర్సాపూర్ నేత మదన్ రెడ్డికి హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చేనా?
- ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని భావిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి
- జెడ్పీ చైర్మన్ ఎన్నికలు లేకపోవడంతో కార్పొరేషన్ పదవి ఇవ్వాలనే నిర్ణయం
- నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం
- పెద్దాయనకు మద్దతుగా మైనంపల్లి, నియోజకవర్గ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి, పాటు ముఖ్యనేతలు..
- అధిష్ఠానం ఓకే చెప్తే అభిమానులకు పండగే



ప్రత్యేక ప్రతినిధి, సిరి న్యూస్: తెలంగాణలో నామినేటెడ్ పదవుల భర్తీ ప్రక్రియ మళ్లీ ఊపందుకున్న తరుణంలో ఉమ్మడి మెదక్ జిల్లా రాజకీయాల్లో ఒక ఆసక్తికరమైన పరిణామం తెరపైకి వచ్చింది. త్వరలో జరగబోయే రెండో దఫా కార్పొరేషన్ చైర్మన్ల నియామక ప్రక్రియకు సంబంధించి కాంగ్రెస్ హైకమాండ్ కీలకమైన నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గానికి చెందిన సీనియర్ నాయకుడు, ప్రజాదరణ కలిగిన నేత, అందరిచేతా 'పెద్దాయన'గా పిలవబడే మదన్ రెడ్డికి ఈ విడతలో ఖచ్చితంగా అవకాశం కల్పించాలని అధిష్ఠానం పెద్దలు సమాలోచనలు చేస్తున్నట్లు తెలుస్తోంది. మదనన్నని ఈసారి కన్సిడర్ చేద్దాం అంటూ పార్టీ అగ్రనాయకత్వం ఒక ఆలోచన చేస్తున్నట్టు గాంధీ భవన్ వర్గాల్లో గట్టిగా ప్రచారం సాగుతోంది. ఈ నిర్ణయం వెనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన రాజకీయ భరోసా, వ్యూహాత్మక ఆలోచన ఉన్నట్లు సమాచారం.

గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల సమీకరణాల నేపథ్యంలో మదన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరిన సమయంలో, ఆయన సీనియారిటీకి తగిన గౌరవం ఇస్తామని, క్యాబినెట్ హోదా గల కార్పొరేషన్ పదవిని కట్టబెడతామని సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా హామీ ఇచ్చారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకునే నాయకుడిగా నిలవాలని భావిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి, ఇప్పుడు హైకమాండ్ పెద్దలతో చర్చించి మదన్ రెడ్డికి మార్గం సుగమం చేస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది. నర్సాపూర్ నియోజకవర్గంలో పార్టీని క్షేత్రస్థాయి నుండి మరింత పటిష్టం చేయడానికి పెద్దాయన సేవలను వాడుకోవాలని కాంగ్రెస్ నాయకత్వం భావిస్తున్నట్లు పార్టీవర్గాల్లో చర్చ జరుగుతోంది.



## కీలకమైన కార్పొరేషన్ పదవిని కట్టబెట్టాలని..

నిజానికి మదన్ రెడ్డికి నామినేటెడ్ పదవి ఇవ్వాలనే ప్రతిపాదన వెనుక ఒక బలమైన కారణం ఉంది. మొదట ఆయనను మెదక్ జిల్లా జెడ్పీ చైర్మన్ పీఠంపై కూర్చోబెట్టి జిల్లా రాజకీయాలను నడిపించాలని కాంగ్రెస్ పార్టీ భావించింది. అయితే, ప్రస్తుతం రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు త్వరితగతిన నిర్వహించే సానుకూల అధికారిక పరిస్థితులు లేకపోవడంతో ఆ ప్రక్రియ అనుకున్నదానికంటే చాలా ఆలస్యమవుతోంది. ఈ నేపథ్యంలోనే ఆయనను మరికొంత కాలం వేచి చూసేలా చేయకుండా, రెండో దఫాలోనే ఒక కీలకమైన కార్పొరేషన్ చైర్మన్ పదవిని కట్టబెట్టాలని విశ్వసనీయ వర్గాల సమాచారం. కొంతకాలంగా పార్టీ పెద్దలకు, మదన్ రెడ్డికి మధ్య ఉన్న చిన్నపాటి సమన్వయ లోపాన్ని ఈ పదవి ద్వారా సరిచేసుకోవడానికి కాంగ్రెస్ అధిష్టానం సిద్ధమవుతోందని సమాచారం.



## అందరికీ సమ్మతే..

ఈ క్రమంలో మదన్ రెడ్డి నాయకత్వానికి, నియోజకవర్గంలో ఆయనకున్న సుదీర్ఘ రాజకీయ అనుభవానికి స్థానిక లీడర్ల నుండి కూడా పూర్తి మద్దతు లభిస్తోంది. ఆయనకు కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వడంపై పార్టీ సీనియర్ నేత మైనంపల్లి హనుమంతరావు, నియోజకవర్గ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డితో పాటు, డీసీసీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, మెదక్ జిల్లా గ్రంథాలయ చైర్ పర్సన్ చిలుముల సుహాసినీ రెడ్డి, ముఖ్యనేతలు అనుకూలంగా ఉన్నట్లు తెలుస్తోంది. పెద్దాయనకు అవకాశం ఇస్తే కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామంటూ స్థానిక లీడర్లంతా హైకమాండ్‌కు, పీసీసీ పెద్దలకు స్పష్టమైన సంకేతాలు సైతం పంపినట్లు విశ్వసనీయ సమాచారం. దీనివల్ల నర్సాపూర్ కాంగ్రెస్‌లో అంతర్గత విభేదాలకు తావులేకుండా ఒక తాటిపైకి వచ్చే వాతావరణం ఏర్పడింది.

## కాంగ్రెస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నింపేందుకు..

ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో ఈ నామినేటెడ్ పదవి నర్సాపూర్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ క్యాడర్లో జోష్ నింపడానికి ఎంతో అవసరమని పొలిటికల్ సర్కిల్స్ లో విశ్లేషణలు వినిపిస్తున్నాయి. గత కొంతకాలంగా పదవుల కోసం ఆశగా ఎదురుచూస్తున్న ద్వితీయ శ్రేణి నాయకులకు, కార్యకర్తలకు పెద్దాయనకు పదవి ఇస్తే ఒక పెద్ద భరోసా లభించినట్లవుతుంది.

సమాజంలో అన్యాయాలను ఎండగడుతూ, ప్రజల గొంతుకగా నిలవాల్సిన కలాన్ని ఈరోజు ఖద్దరు బట్టలు శాసిస్తున్నాయి. పాలకుల తప్పులను ప్రశ్నించాల్సిన జర్నలిజం.. నేడు కొందరు రాజకీయ నాయకుల కనుసన్నల్లో నడుస్తుండటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. అసలు జర్నలిస్టులకు రాజకీయ నాయకులతో అవసరానికి మించిన సంబంధాలు ఎందుకు? అనే ప్రశ్నలు ఇప్పుడు మేధావుల నుండి వ్యక్తమవుతున్నాయి. కొందరు విలేకరులు తమ స్వార్థం కోసం, వ్యక్తిగత స్వలాభం కోసం పవిత్రమైన జర్నలిజం వృత్తిని పూర్తిగా భ్రష్టు పట్టిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. రాజకీయ నాయకులు కూర్చోమంటే కూర్చోవడం, నిలబడమంటే నిలబడడం చేస్తూ వారి దయాదాక్షిణ్యాలపై బతుకుతుంటే.. వారిని అసలు జర్నలిస్టులు అనాలా? లేక పొలిటికల్ ఏజెంట్లు అనాలా? అని సామాన్య జనం ముక్కున వేలేసుకుంటున్నారు.

ప్రత్యేక ప్రతినిధి, సిరి న్యూస్




# కలాన్ని శాసిస్తున్న ఖద్దరు!

- రాజకీయ నేతల కనుసన్నల్లో జర్నలిస్టులు
- స్వార్థం కోసం వృత్తిని భ్రష్టు పట్టిస్తున్న కొందరు..
- ఐక్యత లేక ఆత్మరక్షణలో ఫోర్త్ ఎస్టేట్
- పొలిటీషియన్లు చెప్పినట్టే తలూపుతున్న వైనం
- స్వలాభం కోసం విలువలను గంగలో కలుపుతున్న కొందరు సీనియర్లు
- స్వేచ్ఛగా వార్తలు రాస్తే పైనుంచి ఫోన్లు, ఒత్తిళ్లు..
- బెదిరింపులకు గురవుతున్నా సీనియర్ల నుంచి భరోసా ఏది?
- ఫోర్త్ ఎస్టేట్‌లోనూ ముదిరిన కుల పిచ్చి..
- కులాలు, మతాల వారీగా చీలిపోతున్న వైనం
- జర్నలిస్టుల సమస్యలపై కొట్లాడే నాథుడే కరువు

## సమస్యలపై పోరాటం శూన్యం

నిజానికి జర్నలిస్టు నాయకులు అంటే క్షేత్రస్థాయిలో పనిచేసే తోటి విలేకరుల సమస్యలపైన పోరాటం చేయాలి. వారి సంక్షేమం గురించి లీడర్లతో కొట్లాడాలి. విలేకరుల పిల్లల స్కూల్ ఫీజుల రాయితీ గురించి మాట్లాడాలి, జర్నలిస్టుల కుటుంబాలకు హాస్పిటళ్లలో వైద్య సమస్యలు వస్తే ముందు నిలబడి ఆదుకోవాలి. తోటి విలేకరికి ఒక కష్టం వస్తే మేమున్నాం అని ధైర్యంగా నిలబడి భరోసా ఇచ్చే నాయకత్వమే ప్రెస్ క్లబ్‌లలో లేకుండా పోయింది. జర్నలిస్టుల మధ్య కనీస సఖ్యత, ఐక్యత లేకపోవడం వల్లే రాజకీయ నాయకులు ప్రెస్ క్లబ్‌లపై పెత్తనం చేస్తూ విలేకరులను తమకు నచ్చినట్లు ఆటాడిస్తున్నారు.




## వార్త రాస్తే బెదిరింపులు..

ప్రస్తుతం కొన్ని నియోజకవర్గాల్లో జర్నలిస్టులు స్వేచ్ఛగా, స్వతంత్రంగా వాస్తవాలను వెలుగులోకి తెస్తూ వార్తలు రాసే పరిస్థితులు అస్సలు లేవు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న అవినీతిపై లేదా ప్రజా సమస్యలపై వార్తరాస్తే చాలు..వెంటనే పైస్థాయి రాజకీయ నాయకుల నుండి ఫోన్లు రావడం, బెదిరింపులకు దిగడం, రకరకాల ఒత్తిళ్లు తీసుకురావడం నిత్యకృత్యంగా మారింది. విలేకరి రాసిన వార్తలోని యధార్థాన్ని కనీసం అర్థం చేసుకునే కనీస మెంటాలిటీ కూడా అవతలి వాళ్లకు లేకపోవడం దురదృష్టకరం. ఇంత జరుగుతున్నా, ఒక జర్నలిస్టుకు సమస్య వచ్చినప్పుడు మిగతా పదిమంది ఐక్యంగా ఉండి తమ సత్తా చాటే పరిస్థితి ఎక్కడా కనిపించడం లేదనే విమర్శలు వస్తున్నాయి. నిజాయితీగా రాసే ఒకరిద్దరు జర్నలిస్టులు కూడా ఈ వ్యవస్థను చూసి మాకెందుకులే అని సైలెంట్ అయిపోతున్నారు.

## ముదిరిన కుల పిచ్చి..

సమాజంలోని అరాచకాలను ప్రశ్నించాల్సిన జర్నలిజంలో కూడా ప్రస్తుతం కుల పిచ్చి బాగా ముదిరిపోయింది. జర్నలిస్టులు సైతం తాము పనిచేసే వృత్తిని మరిచి కులాలు, మతాలుగా విడిపోతూ గ్రూపు రాజకీయాలు చేస్తున్నారు. జర్నలిస్టులు అంటే సమాజంలో అన్ని వర్గాలకు, అందరికీ సంబంధించిన వాళ్లు.. వాళ్లకు కులాలు, మతాల రంగులు పులమడం వృత్తికే అవమానం. ప్రస్తుత తరుణంలో మనకు కావాల్సింది కులాల వారీగా కొట్టుకునే వాళ్లు కాదు.. నిస్వార్థంగా, విలేకరుల సంక్షేమం కోసం పని చేసే వాళ్లు కావాలి. ఎవరైతే ఏముంది.. నిస్వార్థంగా పనిచేస్తూ, ఖద్దరు ఒత్తిళ్లకు లొంగకుండా కలానికి స్వేచ్ఛను ఇచ్చే నాయకుడే జర్నలిజానికి అవసరం. ఇకనైనా జర్నలిస్టు లోకం మేల్కొని, అంతర్గత విభేదాలు పక్కన బెట్టి ఐక్యత చాటకపోతే.. ఈ ఫోర్త్ ఎస్టేట్ పతనాన్ని ఎవరూ ఆపలేరని సీనియర్లు హెచ్చరిస్తున్నారు.












# చారిత్రాత్మక ఆనవాళ్లకు సాక్ష్యం మెదక్ ఖిల్లా

- **ఆహ్లాదకరమైన వాతావరణంలో అద్భుతమైన కట్టడాలు.**
- **రాష్ట్రంలోనే ప్రముఖ పర్యాటక కేంద్రంగా ఖిల్లాను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది.**
- **దేశ విదేశి పర్యటకులను ఆకర్షించేంత అద్భుతంగా తీర్చి దిద్దాలి .**
- **సినిమా షూటింగ్లకు అనువైన ప్రాంతంగా మెదక్.**
- **టూరిజం హబ్ గా ఏర్పాటుకు అడుగులు.**
- **చారిత్రాత్మక వారసత్వ సంపదను భావి తరాలకు అందించాలి.**
- **మా అసోసియేషన్ అధ్యక్షులు, ప్రముఖ సిని నటుడు మంచు విష్ణు**

మెదక్ జూలై,18(సిరి న్యూస్) మెదక్ ఖిల్లా రాష్ట్రంలోని ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని,దేశ విదేశాల పర్యాటకులను ఆకర్షించేంత అద్భుతంగా ఖిల్లా ఉందని మా అసోసియేషన్ అధ్యక్షుడు ప్రముఖ సినీ నటుడు మంచు విష్ణు పేర్కొన్నారు.టూరిజం శాఖ ఏర్పాటు చేసిన ప్రమోషన్స్లో భాగంగా శనివారం పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీ ఏడుపాయల వన దుర్గ భవాని ఆలయంలో అమ్మ వారికి మంచు విష్ణు ప్రత్యేక పూజలు నిర్వహించారు.మెదక్ పట్టణంలోని చారిత్రాత్మక మెదక్ ఖిల్లా,ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన మెదక్ సిఎస్ఐ చర్చ్ ను సందర్శించారు.ఖిల్లాలోని చారిత్రిక నిర్మాలను, ఫిరంగ్ లను పరిశీలిస్తూ వాటి విశిష్ట తను,చర్చి వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంచు విష్ణు మాట్లాడుతూ..చారిత్రక ప్రాధాన్యత కలిగిన మెదక్ ఖిల్లాను రాష్ట్రంలోని ప్రముఖ పర్యటనక కేంద్రంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆ దిశగా ప్రత్యేక చర్యలు తీసుకుంటే దేశ విదేశీయుల నుంచి పర్యాటకులను ఆకర్షించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పేర్కొన్నారు.

### ★చిత్రసీమకు అనువైన ప్రాంతం మెదక్ జిల్లా★

సినిమా చిత్ర నిర్మాణానికి మెదక్ జిల్లా అనువైన ప్రాంతమని అలాగే తాను నిర్మించబోయే తదుపరి సినిమాకు సంబంధించిన కొన్ని సన్నివేశాలను మెదక్ ఖిల్లాలో చిత్రీకరించే ఆలోచన ఉందని తెలిపారు.మెదక్ క్యాతాడ్రాల్ చర్చ్ అద్భుతమైన కట్టడం సందర్శించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నాగేష్,టూరిజం శాఖ జిల్లా అధికారి రమేష్, మున్సిపల్ కమిషనర్ నవీన్,బుర్ర సంతోష్,మున్సిపల్ చైర్ పర్సన్ కానుగు రాధిక భూపతి రాజ్,వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మందుగుల్ల గంగాధర్,కౌన్సిలర్లు గంట సంపత్, శివరామకృష్ణ,అఖిల్ భరత్,హరిత, అరుణ,బాల్రాజ్,కో ఆప్షన్ తహేర్,నాయకులు బొజ్జ పవన్, రాగి అశోక్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# జాతీయ స్థాయిలో తెలంగాణ సంస్కృతి జయకేతనం

- **మధ్యప్రదేశ్‌లో జరిగిన సీసీఆర్టీ శిక్షణలో అదరగొట్టిన రాష్ట్ర ఉపాధ్యాయ బృందం**
- **బోనాలు, బతుకమ్మ, పోతురాజు వేషధారణలతో ప్రత్యేకత**
- **'ఇంటిగ్రేటెడ్ క్రాఫ్ట్ స్కిల్స్'పై పది రోజుల పాటు జాతీయ స్థాయి శిక్షణ**

హత్నూర, జూలై 18 (సిరి న్యూస్): మధ్యప్రదేశ్‌లోని దామో కేంద్రంగా సెంటర్ ఫర్ కల్చరల్ రిసోర్స్ అండ్ ట్రైనింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఇంటిగ్రేటెడ్ క్రాఫ్ట్ స్కిల్స్ ఇన్ స్కూల్ ఎడ్యుకేషన్' శిక్షణ ముగిసింది. పది రోజుల పాటు జరిగిన ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి 60 మంది ఉపాధ్యాయులు పాల్గొనగా, తెలంగాణ రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహించిన 11 మంది ఉపాధ్యాయ బృందం తమ ప్రత్యేకతను చాటుకున్నారు. ఇందులో భాగంగా సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం ఎంపీపీఎస్ కొన్యాల పాఠశాల ఎస్జీటీ ఆకుల ప్రభాకర్ ఈ ప్రతిష్టాత్మక శిక్షణలో పాల్గొన్నారు. పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా, విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంచేందుకు చేతిపనులు, కళలు మరియు నైపుణ్యాలను పాఠ్యాంశాలతో అనుసంధానం చేయడం ఈ శిక్షణ ప్రధాన ఉద్దేశ్యం. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి, భవిష్యత్తులో వారికి ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేందుకు ఈ తరహా శిక్షణ ఎంతో దోహదపడుతుందని నిపుణులు వివరించారు.

### అలరించిన తెలంగాణ సంస్కృతి

శిక్షణలో భాగంగా ప్రతిరోజు ఆయా రాష్ట్రాల సంస్కృతి, సంప్రదాయాల ప్రదర్శన నిర్వహించారు. ఈ వేదికపై తెలంగాణ ఉపాధ్యాయ బృందం మన సంస్కృతిని అద్భుతంగా ఆవిష్కరించింది. బోనాలు, బతుకమ్మ ఉత్సవాలను కళ్లకు కట్టేలా ప్రదర్శించడంతో పాటు, జానపద కళారూపాలను ప్రదర్శించారు. ముఖ్యంగా గద్దర్ గారి వేషధారణ, పోతురాజు విన్యాసాలు మరియు భద్రాచల రామయ్యను కీర్తిస్తూ హనుమంతుని వేషధారణలో ఉపాధ్యాయులు ఇచ్చిన ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ఉపాధ్యాయులు, సీసీఆర్టీ ప్రతినిధులు తెలంగాణ ఉపాధ్యాయుల ప్రతిభను మరియు మన గొప్ప సాంప్రదాయాలను చూసి ఎంతో గౌరవంగా అభినందించారు. విద్యార్థులకు ఇలాంటి సృజనాత్మక అంశాలను నేర్పడంలో తెలంగాణ ఉపాధ్యాయులు ముందుండటం గర్వకారణమని పలువురు కొనియాడారు. మన హైదరాబాద్‌లో కూడా సీసీఆర్టీ సెంటర్ ఉండటం రాష్ట్ర విద్యా, సాంస్కృతిక రంగానికి పెద్ద పీట వేస్తుందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

